



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 182 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ గురువారం 13 మార్చి 2025 పేజీలు : 12 వెల : 2/-


## ఆర్థిక వ్యవస్థను 'ట్రంప్' కూలుస్తున్నాడా?




**వాషింగ్టన్ :** ట్రంప్ పాలనలో అమెరికా ఆర్థిక వ్యవస్థపై అనేక ఒత్తిడులు వచ్చిపడుతున్నాయి. ఆయన ప్రభుత్వ వ్యవహారాలను తన వ్యాపార సంస్థల మాదిరిగా నడిపించాలని చూస్తున్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థలో పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయి. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్ష పదవి చేపట్టిన తర్వాత దేశం ఆర్థికంగా తీవ్ర ఒడిదొడుకులను ఎదుర్కొంటోంది. స్టాక్ మార్కెట్ రోజు రోజుకు కుంచించుకుపోతుండగా మిగతా 2

## కాల్పుల విరమణకు ఉక్రెయిన్ సిద్ధం




**వాషింగ్టన్ :** రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య 3 సంవత్సరాలకు పైగా కొనసాగుతున్న యుద్ధం ముగింపు దశకు వచ్చినట్లు కనిపిస్తోంది. సౌదీ అరేబియాలో అమెరికా అధికారులతో జరిగిన చర్చల తర్వాత ఉక్రెయిన్ 30 రోజుల తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించింది. 8 గంటల చర్చల అనంతరం అమెరికా అధికారులు దీనిని ప్రకటించారు. ఇప్పుడు బంతి రష్యా కోర్టులో ఉందని చెప్పారు. ఈ ప్రతిపాదన మిగతా 2

### జనసేన అధినేతగా పవన్
## మనసు విప్పుతారా ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** జనసేన అధినేతగా పవన్ లో ఫైర్ వేరు. ఆయన స్పీచ్ ఇస్తే ఆ ఊపే వేరు. ఆయన ప్రతీ మాటలో ఒక ఆటం బాంబు ఉండేది. దానితోనే పవన్ స్పీచ్ లకు యమ క్రేజ్ ఏర్పడింది. అలాంటి పవన్ అధికారం లోకి వచ్చాక తన స్పీచ్‌లో వాడి వేడి తగ్గించేశారు అన్న చర్చ సాగుతోంది. ఎందుకు ఆయన అలా చేస్తున్నారు అన్నది కూడా అంతా ఆలోచిస్తున్న నేపథ్యం ఉంది. అయితే ప్రభుత్వంలో ఉన్న వారు తగ్గి మాట్లాడారని గతంలోలా విరుచుకుపడడం కుదరదని అన్న వారూ ఉన్నారు. అయితే పవన్ అంటేనే ఫైర్ బ్రాండ్ స్పీచ్ కి పెట్టింది పేరు. ఆయన నుంచి అంతా అవే ఆశిస్తారు. పవన్ విషయం తీసుకుంటే చాలా కాలంగా ఆయన సైలెంట్ గా ఉంటున్నారు. ఆయన దూకుడు కూడా మునుపటిలా లేదు. ఇదిలా ఉంటే తొమ్మిది నెలల పాటు ఆయన కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన కోరుకుంటున్నట్లుగా ప్రభుత్వం సాగుతోందా అన్నది ఒక చర్చ అయితే పవన్ మిగతా 2

"రాష్ట్రంలో మహిళలకు తొలిసారి ఆస్తి హక్కు కల్పించింది టీడీపీ. కానీ, జగన్ తన చెల్లెలి ఆస్తి కోసం కోర్టుకు వెళ్లారు. ఇలాంటి అంశాలను ఎవరూ ఉపేక్షించకూడదు. తల్లికి, చెల్లికి న్యాయం చేయనివారు సమాజానికి ఏం చేస్తారు?. ఇది మహిళా సాధికారత అనిపించుకోదు. జగన్ చర్యను మహిళలను వేధించడంగానే చూడాలి." రానున్న ఏడాదికాలంలో రాష్ట్రవ్యాప్తంగా లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. రానున్న ఆర్థిక సంవత్సరంలో డ్వాక్రా, ఎస్‌హెచ్‌జీలకు రూ.65వేల కోట్ల రుణాలు ఇప్పించడం ద్వారా వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని వివరించారు.



# ఏడాదిలో లక్షమంది మహిళా పారిశ్రామిక వేత్తలు

- నియోజకవర్గానికి వెయ్యిమంది చొప్పున
- డ్వాక్రాలకు 65వేల కోట్ల రుణాలు
- వారి జోలికి వస్తే ఎక్కడున్నా పట్టుకొస్తాం
- మహిళల అమరావతి పోరు చరిత్రాత్మకం
- అసెంబ్లీలో చంద్రబాబు వ్యాఖ్యలు
- మహిళా సాధికారతపై మాట్లాడిన సీఎం
- తల్లి, చెల్లిపై కోర్టుకెళ్లినవారు మహిళలను గౌరవిస్తారా?
- జగన్ చర్య మహిళలపై వేధింపే: బాబు

**అమరావతి, మార్చి 12 విశ్వంవాయిస్ న్యూస్ :** రానున్న ఏడాదికాలంలో రాష్ట్రవ్యాప్తంగా లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. రానున్న ఆర్థిక సంవత్సరంలో డ్వాక్రా, ఎస్‌హెచ్‌జీలకు రూ.65వేల కోట్ల రుణాలు ఇప్పించడం ద్వారా వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని వివరించారు. ఇందుకోసం ఎమ్మెల్యేలు బాధ్యత తీసుకోవాలని, నియోజకవర్గానికి వెయ్యి మంది చొప్పున పారిశ్రామికవేత్తలను తయారు చేయాలనే లక్ష్యంతో పనిచేయాలని చంద్రబాబు స్పష్టంచేశారు. అయితే ఈ విషయంలో రాజకీయాలు చేయొద్దని స్పష్టంచేశారు. దీనిని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్తామని, భవిష్యత్తులో మహోద్యమంగా మారి మహిళా పారిశ్రామికవేత్తలు పెరుగుతారని అన్నారు. మహిళా సాధికారతపై బుధవారం అసెంబ్లీలో చేపట్టిన స్వల్పకాలిక చర్చలో సీఎం ప్రసంగించారు. "టీడీపీని ఎన్టీఆర్ స్థాపించినప్పుడే మహిళల సాధికారత కార్యక్రమాలు మొదలయ్యాయి. 1983లో మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటుచేశారు. నేను 1995లో విద్య, ఉపాధిలో 33శాతం రిజర్వేషన్ తీసుకొచ్చాను. అప్పట్లో దీనిని కొందరు వ్యతిరేకించారు. ఇంతకాలం వెనుకున్నవారు ముందుకొస్తే తప్పులేదని చెప్పాను. అందుకే ప్రతిభాభారతిని సభాపతిని చేశాం. దాని ఫలితంగానే ఇప్పుడు సభలో 21 మంది మహిళలు ఉన్నారు. వచ్చే ఎన్నికలనాటికి నియోజకవర్గాల పునర్విభజన జరిగితే వారి సంఖ్య 70 నుంచి 75కు చేరుతుంది. ఆడబిడ్డల జోలికొస్తే ప్రపంచంలో ఎక్కడున్నా పట్టుకొచ్చి శిక్షిస్తాం." అని హెచ్చరించారు. అసెంబ్లీలో అరకు కాఫీ: "పార్లమెంటులో అరకు కాఫీ స్టాల్ మిగతా 2


### జగన్ సర్కారు
## ఫీజు బకాయిలు

**దశలవారీగా వాటిని చెల్లిస్తున్నాం : లోకేశ్**
**విద్యా రంగంలో సంస్కరణలపై మండలిలో చర్చ**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద చెల్లించాల్సిన రూ.4,271 కోట్లు బకాయిలు పెట్టి పోతే.. తమ ప్రభుత్వం వాటిని చెల్లిస్తోందని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. దశలవారీగా బకాయిలు చెల్లిస్తున్నామని, ఇది నిరంతరం సాగే ప్రక్రియ అని పేర్కొన్నారు. కొత్త రీయింబర్స్‌మెంట్ విధానంలో ఏప్రిల్ 24 తర్వాత నేరుగా కాలేజీల అకౌంట్లలోనే మిగిలిన నిధులు జమ చేస్తామని తెలిపారు. కొన్ని కాలేజీల యాజమాన్యాలు కావాలనే విద్యార్థుల నుంచి బలవంతంగా ఫీజులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలాంటివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యారంగంలో సంస్కరణలపై బుధవారం శాసనమండలిలో జరిగిన లఘు చర్చలో ఆయన మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మిగతా 2

### సోము రూటులో
## మాజీ ఎంపీ



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** బీజేపీలో టీడీపీ యాంటీ బ్యాచ్ గా ముద్రపడిన నేతలకు టీడీపీ కూటమిలో ప్రాధాన్యత దక్కు తోంది. దానికి కళ్ళెదుట కనిపించే ఉదాహరణ సోము వీర్రాజుకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం. సోము ఇపుడు ఈ హోదాతో మరింత జోరు చేస్తారు అని చెప్పవచ్చు. అంతే కాదు ఆయనకు మంత్రి పదవి రెడీగా ఉందని ప్రచారం సైతం సాగుతోంది. ఏపీలో కూటమి ప్రభుత్వం మీద కేంద్ర బీజేపీ పెద్దలు పట్టు సాధించారనడానికి సోము వీర్రాజుకు ఎమ్మెల్సీ బెర్త్ కంఫర్మ్ కావడమే ఉదాహరణ అని అంటున్నారు. సోము వీర్రాజు విషయంలో చంద్రబాబు అభ్యంతరం కూడా పెద్దగా పెట్టలేకపోయిన సంగతిని గుర్తు చేస్తున్నారు. కేంద్రంతో ఏపీ ప్రభుత్వానికి అవసరాలు ఉండడంతో పాటు నిధుల విషయంలో కేంద్రం మీద ఆధారపడటం వల్ల కూడా బాబు ఏమీ చేయలేని పరిస్థితి ఉందని అంటున్నారు. దీంతో బీజేపీ ఆరెస్సెస్ నేపథ్యం ఉన్న వారిని పార్టీ వాయిస్ ని బలంగా వినిపించే వారిని తీసుకుని వచ్చి పదవులు కట్టబెట్టేందుకు సిద్ధంగా ఉందని అంటున్నారు. ఈ వరసలో మిగతా 2

### ధరలు పెంచేసి..
## జనాన్ని బాదేసి!

**జగన్ జమానాలో విద్యుత్ పరికరాలకు రూ.20 వేల కోట్ల అదనపు చెల్లింపులు**
**సమగ్ర దర్యాప్తునకు నిపుణుల డిమాండ్**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రజాప్రయోజనాలను పణంగా పెట్టి.. వైసీపీ ప్రభుత్వ హయాంలో ట్రాన్స్‌ఫార్మర్లు, కండక్టర్ వైర్లు, కెపాసిటర్లు తదితర విద్యుత్ పరికరాలను డిస్కమ్‌లు పొరుగు రాష్ట్రాల మిగతా 2

## ఇంకా మిగిలేవుంది

**వైసీపీకి విజయసాయిరెడ్డి వార్నింగ్!**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీ మాజీ ఎంపీ, సీనియర్ నేత విజయ సాయిరెడ్డి తన మాజీ బాస్ జగన్మోహనరెడ్డికి వార్నింగ్ ఇస్తున్నారా? అనే అను మానం తలెత్తుతోంది. కాకినాడ సీపోర్టు కేసులో విచారణ ఎదుర్కొన్న విజయసాయిరెడ్డి.. లిక్కర్ స్కాం జరిగిందని చెప్పడమే కాకుండా, మరిన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తానని చెప్పడం చూస్తే.. విజయసాయిరెడ్డికి ఏమైనా రహస్య వ్యూహం ఉందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కాకినాడ కేసుతో తనకు సంబంధం లేదని చెప్పడం తనను తాను రక్షించుకోవడమైతే.. లిక్కర్ స్కాంలో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని బయటపెట్టడం ఎలా చూడాలని ప్రశ్న ఎదురవుతోంది. వైసీపీకి ఆ పార్టీ మాజీ నేత విజయసాయిరెడ్డి మధ్య మిగతా 2

### ఎట్టకేలకు జైలుకు వచ్చి
## లొంగిపోయిన బోరుగడ్డ



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులను దూషించిన కేసులో అరెస్టై, మధ్యంతర బెయిల్ పై బయటకు వచ్చిన వైసీపీ నేత, బోరుగడ్డ అనిల్ ఎట్టకేలకు లొంగిపోయాడు. బోరుగడ్డ అనిల్ రాజమహేంద్రవరం కేంద్రకారాగారంలో లొంగిపోయారు. తన తల్లి ఆరోగ్య పరిస్థితి బాగోలేదని పేర్కొంటూ మధ్యంతర బెయిల్ పొందిన ఆయనకు కోర్టు విధించిన గడువు నిన్న ముగిసింది. దీంతో అతను లొంగుతాడా లేదా అనే ఉత్కంఠకు తెరపడింది. తల్లి అనారోగ్యాన్ని కారణంగా చూపించి బెయిల్ పొడిగించుకునేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. హైకోర్టు స్పష్టంగా మధ్యంతర బెయిల్ పొడిగించే అవకాశం లేదని తేల్చి చెప్పింది. గతంలోనే కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం.. ఈ నెల 11వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు మిగతా 2

### అర్థాంతరంగా ఆగిన
## అవంతి రాజకీయం



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** ఆయన రాజకీయ జీవితం జెట్ స్పీడ్ లో సాగింది. రాజకీయల్లోకి కొత్తగా వచ్చినా ఏ బ్రేకులూ లేకుండా పొలిటి కల్ ఎక్స్ ప్రెస్ దూసుకు పోయింది. ఆయన రాజకీయ జీవితం జెట్ స్పీడ్ లో సాగింది. రాజకీయల్లోకి కొత్తగా వచ్చినా ఏ బ్రేకులూ లేకుండా పొలిటికల్ ఎక్స్ ప్రెస్ దూసుకుపోయింది. ఆ రాజకీయ అదృష్టవంతుడు ఆయనే విశాఖ జిల్లాకు చెందిన మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్. ఆయన 2009లో ప్రజారాజ్యం పార్టీ నుంచి ఎంట్రీ ఇచ్చారు. మొదటి ప్రయత్నంలోనే మిగతా 2

## ఇక ఆత్మహత్యే శరణ్యం

**జడ్జీ ముందు పోసాని కృష్ణమురళి కన్నీటి పర్యంతం**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో అరెస్టయిన సినీనటుడు, వైసీపీ నేత పోసాని కృష్ణమురళిని పోలీసులు బుధవారం గుంటూరులోని జడ్జీ ఎదుట హాజరుపర్చారు. ఈ క్రమంలో జడ్జీ ముందు పోసాని బోరున విలపించారు. తన ఆరోగ్యం బాగాలేదని, రెండుసార్లు ఆపరేషన్ చేసి స్టంట్లు మిగతా 2

## మచిలీపట్నంలో పేర్ని హల్చల్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాజీ మంత్రి పేర్ని నాని వ్యవహార శైలి పైన టిడిపి నేతలు భగ్గుమంటున్నారు. తాజాగా మచిలీపట్నంలో అనుమతులు లేకుండా నిర్మించిన వైసిపి జిల్లా కార్యాలయం వద్ద మాజీ మంత్రి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పేర్ని నాని హల్చల్ చేశారు. మచిలీపట్నంలో పేర్ని నాని హంగామా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాన్ని పార్టీ కార్యాలయంలో నిర్వహించాలన్న ఆలోచనతో సన్నాహాలు మొదలుపెట్టిన ఆయన వైసీపీ కార్యాలయంలోకి వెళ్లడానికి ఐరన్ గ్రిల్స్ తో ర్యాంప్ నిర్మాణం చేయించాలని ప్రయత్నించారు. అయితే దీనిని మున్సిపల్ సిబ్బంది అడ్డుకున్నారు. దీంతో పేర్ని నాని అక్కడ హంగామా చేశారు. డ్రెయిన్ పై చేసిన ర్యాంప్ నిర్మాణం కూల్చివేత వైసిపి ప్రభుత్వ హయాంలో మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## ఎట్టకేలకు ప్రత్యేక న్యాయస్థానం

తెలంగాణ రాష్ట్రం మిర్యాలగూడలో దళిత యువకుడు ప్రణయ్ కులదురహంకార హత్య కేసులో నల్గొండ ఎస్సి, ఎస్టి కేసుల విచారణ ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన తీర్పు అటువంటి దురాగతాలకు పాల్పడిన వారికి హెచ్చరికలాంటిది. ఒకరికి ఉరిశిక్ష, మిగతా ఆరుగురికి జీవిత ఖైదు, జరిమానా విధిస్తూ ఇచ్చిన తీర్పు ప్రణయ్ భార్య అమృతకు, ఆయన కుటుంబానికి కొంత ఊరట. తెలుగునాట కమ్యూనిస్టులు, హేతువాదులు సమరశీల పోరాటాలతోపాటు కుల, మతాలకు అతీతంగా ఎన్నో ఆదర్శ వివాహాలు చేశారు. నాటి సమాజాన్ని ఎదిరించి బాల్య వివాహాల నివారణ, వితంతు పునర్వివాహాలు చేసిన కందుకూరి వీరేశలింగం లాంటి ఎందరో ఆదర్శనీయులు తెలుగు నాట వెలిశారు. అయితే ఇప్పుడు కొన్నిచోట్ల కులం తెగులు పొడసూపుతుండటం ఆందోళనకరం. 21వ శతాబ్దంలో సైతం మధ్య యుగాల నాటి హీన సంస్కృతిని కీర్తిస్తూ కుల, మత, దురహంకార చర్యలను, దాడులను ప్రోత్సహించే, సమర్థించే మనువాద పాలకులు దేశాన్ని ఏలుతుండటం కూడా ఇందుకు ఆజ్యం పోస్తోంది. 2018 నాటి ఘటన నేటికీ కళ్లముందు కదలాడుతూనే ఉంటుంది. ప్రాణంకన్నా మిన్నగా ప్రేమించిన భర్తను కోల్పోయి, గర్భంతో ఉన్న అమృతకు అభ్యుదయ శక్తులు అండగా నిలవగా, మనువాదులు లవ్ జీహాద్ పేరుతో నానాయాగీ చేసిన తీరు నేటికీ ఖండనార్హమే! ఇప్పుడు సైతం ఆమె వ్యక్తిగత జీవితంపై బురదజల్లే ప్రయత్నం చేస్తుండటం అనాగరికం. కులం పరువు కాపాడటానికే హత్య చేయించానని అప్పట్లో ప్రకటించిన అమృత తండ్రి మారుతీరావు కరడుగట్టిన ఫ్యూడలిస్టు మనస్తత్వానికి ఓ నమూనా! నాటి నుంచి అలుపెరగకుండా పోరాడిన అమృత, ప్రణయ్ తల్లిదండ్రులు అభినందనీయులు. సామాజిక దురాచారాలు, ఫ్యూడలిస్టు సంస్కృతి, పితృస్వామ్య ఆధిపత్య భావజాలం కలిసికట్టుగా సాగించిన దాడిలో బలైన వారిలో అత్యధికులు దళితులు, అణగారిన వర్గాల వారే. దళితులపైన, ముస్లింలపైన దాడుల పరంపర సాగిస్తూ, విషం చిమ్మటం కులతత్వ, మతోన్మాద శక్తులకు నిత్యకృత్యంగా మారిపోయింది. భారత రాజ్యాంగం కుల, మత, లింగ ఆధారంగా వివక్షను నిషేధించింది. 1955 హిందూ వివాహ చట్టం కులాంతర వివాహాలను చట్టబద్ధం చేసింది. ఎన్ని చట్టాలున్నా౨౨% దేశవ్యాప్తంగా దాష్టీకాలు సాగిపోతూనే ఉన్నాయి. 2016లో తమిళనాడు దళిత యువకుడు గౌతమ్, ప్రియాంక జంట, 2018లో కర్ణాటక మండ్య జిల్లాలో దళిత యువకుడు కృష్ణప్ప, శ్రుతి, 2019లో హర్యానా హిస్సార్ జిల్లాలో దళిత యువకుడు అమర్, మనీష దారుణంగా హత్యకు గురై, ఆనవాళ్లు లేకుండా బుగ్గిపాలైనవారే. 2021లో గుంటూరు జిల్లాలో కులాంతర వివాహం చేసుకున్నందుకు విగత జీవులుగా మారిన అమర్, ప్రియాంకలదీ ఇదే కథ. 2023లో తెలంగాణలో దళిత యువకుడు హొన్నప్ప హత్యకు గురయ్యాడు. అంతెందుకు ఈ వారంలోనే చిత్తూరు జిల్లా కుప్పంలో ప్రేమవివాహం చేసుకున్న జంటపై కత్తితో దాడి చేసి అమ్మాయి తండ్రి తీవ్రంగా గాయపరిచాడు. గత ఏడాది సెప్టెంబర్‌లో తమ మాట కాదని మరో వ్యక్తిని పెళ్లి చేసుకుందని కుటుంబమంతా కలిసి కూతుర్ని చంపేసి, ఇంటి సమీపంలోనే పూడ్చేసిన ఉదంతం పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పద్మనాభసత్రంలో వెలుగుచూసింది. కుల దురహంకార హత్యలు జరిగినప్పుడల్లా దోషులను కఠినంగా శిక్షిస్తామంటూ ప్రకటిస్తున్నా, శిక్షలు పడటానికి చాలా సమయం పట్టడం, కొన్ని కేసుల్లో అసలు శిక్షలే లేకపోవడం సరికాదు. కుల దురహంకార హత్యలను 'పరువు హత్యలు' అని పాలకులు, మీడియా పిలవడం కూడా సరైనది కాదు. సామాజిక హోదా, సాంప్రదాయం, కులం లేదా మతపరమైన కట్టుబాట్లకు భిన్నంగా తల్లిదండ్రుల అనుమతి లేకపోయినా నచ్చిన వ్యక్తిని వివాహం చేసుకుంటే కుటుంబ పరువు ప్రతిష్టలకు నష్టం జరిగిపోతోందనే భావనే తప్పు. పరువు హత్యలు (హానర్ కిల్లింగ్స్) అనే పదాన్నే మార్చాలని ఐరాస మానవ హక్కుల కమిషన్ చాలాఏళ్ల క్రితమే చెప్పినా నాటి కాంగ్రెస్ ప్రభుత్వాలకు గాని, నేటి బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వానికి గానీ పట్టలేదు. ఈ కేసులో లాగానే మిగతా కేసుల్లో కూడా శిక్ష పడుతుందన్న భయం మనువాద భావజాలం తలకెక్కిన ఉన్మాదులకు అర్థం కావాలి. ప్రజల్లో కుల, మత, ఛాందసవాద భావనలను తొలగించేందుకు ప్రజాతంత్ర, అభ్యుదయగాముకులు కృషి చేయాలి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## ఆర్థిక వ్యవస్థను 'ట్రంప్' కూలుస్తున్నాడా?

ప్రధాన సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ భారీగా పడిపోతోంది. ఇప్పటి వరకు 300 లక్షల కోట్ల మేరకు స్టాక్ మార్కెట్ విలువ కోల్పోయింది. ఈ సంక్షోభం కొనసాగుతుందన్న భయంతో పెట్టుబడిదారులు కూడా వెనుకడుగు వేస్తున్నారు. ట్రంప్ నిర్ణయాలు.. అమెరికా కుప్పకూలేలా? ట్రంప్ పాలనలో అమెరికా ఆర్థిక వ్యవస్థపై అనేక ఒత్తిడులు వచ్చిపడుతున్నాయి. ఆయన ప్రభుత్వ వ్యవహారాలను తన వ్యాపార సంస్థల మాదిరిగా నడిపించాలని చూస్తున్నారు. ఇది దేశానికి, ప్రపంచానికి తీవ్ర ముప్పుగా మారింది. పన్నుల విధానంలో చేసిన మార్పులు, ఇతర దేశాలపై ఆంక్షలు విధించడం, వాణిజ్య యుద్ధాలు మొదలుపెట్టడం లాంటి చర్యల వల్ల అమెరికా స్టాక్ మార్కెట్ దెబ్బతినడం మొదలైంది. చైనా, ఇతర దేశాలతో వాణిజ్య యుద్ధం కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థకూ గణనీయమైన దెబ్బ తగులుతోంది. పన్నుల భారంతో కంపెనీలు తమ పెట్టుబడులను తగ్గించుకోవడం, ఉద్యోగులను తొలగించడం వంటి పరిణామాలు అమెరికా పారిశ్రామిక రంగాన్ని మరింత దెబ్బతీశాయి. ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు అమెరికాను మాంద్యం అంచుకు తీసుకువెళ్తున్నాయి. ఉద్యోగుల తొలగింపు, వ్యాపారాల మూసివేత, పెట్టుబడుల క్షీణత – ఇవన్నీ అమెరికా ప్రజల జీవన స్థాయిపై ప్రభావం చూపుతున్నాయి. ప్రభుత్వ ఖర్చులను తగ్గించాలని ట్రంప్ భావించడం వల్ల అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయి. ఒకప్పుడు అమెరికా ఆర్థిక వ్యవస్థ నడిచే విధానం ప్రపంచ దేశాలపై ప్రభావం చూపేది. కానీ ప్రస్తుతం ట్రంప్ పాలనలో అమెరికా తన ప్రభావాన్ని కోల్పోతున్నది. ఒకప్పటి ప్రపంచ ఆర్థిక అగ్రశ్రేణి దేశం, ఇప్పుడు మాంద్యంతో పోరాడే స్థితికి చేరుకుంటుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికా తన ఆర్థిక వ్యవస్థను కాపాడుకోవాలంటే స్థిరమైన వాణిజ్య విధానాలు, పెట్టుబడులకు అనుకూలమైన చట్టాలు, ప్రపంచ దేశాలతో పరస్పర సహకారం అవసరం. అయితే ట్రంప్ విధానాలు దీనికి విరుద్ధంగా ఉండటం ఆందోళన కలిగించే అంశం. అతని పాలన కొనసాగినంత కాలం అమెరికా ఆర్థిక వ్యవస్థ మరింత క్షీణించవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## కాల్పుల విరమణకు ఉక్రెయిన్ సిద్ధం

ఇప్పుడు రష్యా ముందు ఉంచబడుతుంది. ఈ క్రమంలో ఉక్రెయిన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని అంగీకరించడం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వాగతించారు. రష్యా కూడా దీనికి అంగీకరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మద్యంపై 150 శాతం ట్యాక్స్– ఇన్నేళ్లు దోచుకున్నది చాలదా: భారత్‌పై ట్రంప్ భగ్గుఈ భయంకరమైన యుద్ధం రష్యా, ఉక్రెయిన్ సైనికులు అనేక మంది చనిపోయారని.. ఈ యుద్ధాన్ని ముగించాలనుకుంటున్నామని.. అందులో భాగంగా కాల్పుల విరమణ చాలా ముఖ్యమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఉక్రెయిన్ కాల్పుల విరమణకు అంగీకరించిందని.. ఇది మిగిలింది రష్యానే అని.. ఆ దేశ అధ్యక్షుడు పుతిన్ దీనికి అంగీకరిస్తారని ఆశిస్తున్నామన్నారు. దీనిపై పుతిన్ తో మాట్లాడతానని ట్రంప్ పేర్కొన్నారు. వాళ్లు దీనికి ఒప్పుకోకపోతే అనేక మంది ప్రజలు చనిపోతారని ఆయన తెలిపారు. ఈ వారం రష్యా అధ్యక్షుడు పుతిన్ తో మాట్లాడతానని.. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీని కూడా చర్చల కోసం మళ్లీ వైట్ హౌస్ ఆహ్వానిస్తామని ట్రంప్ ప్రకటించారు.

**అమెరికా చర్చల్లో కుదిరిన ఒప్పందం :** సౌదీ అరేబియాలోని జెడ్డాలో అమెరికా, ఉక్రెయిన్ అధికారుల మధ్య సమావేశం జరిగిన తర్వాత రెండు దేశాలు ఉమ్మడి ప్రకటన విడుదల చేశాయి. 30 రోజుల కాల్పుల విరమణను అమలు చేయాలనే అమెరికా ప్రతిపాదనకు ఉక్రెయిన్ సిద్ధంగా ఉందని.. ఈ క్రమంలో ఈ కాల్పుల విరమణ ఒప్పందంపై రష్యాతో అమెరికా చర్చలు జరపాల్సి ఉంది. ఉక్రెయిన్ రష్యాపై భారీ డ్రోన్ల దాడి చేసిన ఒకరోజు తర్వాత ఈ పరిణామం చోటుచేసుకుంది. రష్యాలోని కీలక ప్రాంతాలపై రష్యా దాదాపు 350 డ్రోన్లతో దాడి చేసింది. ఈ దాడిలో ముగ్గురు మృతి చెందగా.. 18 మంది గాయపడ్డారు. దీనికి ప్రతిస్పందనగా రష్యా ఉక్రెయిన్ లోని ఒడెస్సా నగరంపై దాడి చేయడం ద్వారా ప్రతీకారం తీర్చుకుంది.

## పారిశ్రామిక వేత్తలు

ఏర్పాటుచేయాలని సభాపతిని కేంద్రమంత్రి రామ్మోహన్ కోరారు. అసెంబ్లీలో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటుచేస్తే బాగుంటుంది" అని సీఎం కోరారు. సోమవారంనాటికి ఏర్పాటుచేస్తామని ఉపసభాపతి తెలిపారు.

కొడితే తిరిగి కొట్టాలి : మహిళా ఎమ్మెల్యేలు

"ఎవరైనా దాడులు చేస్తే నాన్న వస్తాడు...అన్న వస్తాడు....అని మహిళలు ఎదురుచూడవద్దు. మనల్ని మనమే కాపాడుకోవాలి" అని కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి అన్నారు. వాళ్లు రెండు దెబ్బలు కొడితే, తిరిగి ఒక్క దెబ్బయినా కొట్టాలన్నారు. వైసీపీ ప్రభుత్వం పెళ్లి కానుక పథకాన్ని రద్దుచేసి మహిళలకు అన్యాయం చేసిందని గౌతు శిరీష అన్నారు. సభలో పవిత్ర స్త్రీని అవమానించారని, అందుకే వైసీపీకి ఈ గతి పట్టిందని తంగిరాల సౌమ్య అన్నారు.

## జనాన్ని బాదేసి!

కంటే రెట్టింపు ధరలకు కొనుగోలు చేశాయి. జనంపై దాదాపు రూ.20,000 కోట్ల అదనపు భారం మోపాయి. ఈ వ్యవహారంపై కూటమి ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరపాలని విద్యుత్ రంగ నిపుణులు డిమాండ్ చేస్తున్నారు. 2019–24 మధ్య ఏపీ జెన్కో కేంద్రాలను 'బ్యాకింగ్ డౌన్' చేశారు. అంటే విద్యుదుత్పత్తి తగ్గించేశారు. విచ్చలవిడిగా బహిరంగ మార్కెట్లో కరెంటు కొన్నారు. అత్యధిక ధరలకు ట్రాన్స్‌ఫార్మర్లు, కెపాసిటర్లు, విద్యుత్ తీగలు, సిమెంట్ పోల్స్ కొనుగోలు చేశారు. ఇందుకైన రూ.20 వేల కోట్ల అదనపు వ్యయాన్ని ట్రూఅప్ చార్జీల పేరిట ప్రజల నెత్తినే రుద్దారు. కూటమి అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యుత్ రంగంపై శ్వేతపత్రం విడుదల చేశారు. డిస్కమ్‌ల విచ్చలవిడి కొనుగోళ్లతో ఆ ఐదేళ్లలో రూ.32,166 కోట్ల మేర ట్రూఅప్ చార్జీల భారాన్ని ప్రజలు మోయాల్సి వచ్చిందని అందులో పేర్కొన్నారు.

## జగన్ సర్కారు ఫీజు బకాయిలు

ఉపాధ్యాయులపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరిస్తామని చెప్పారు. విద్యా శాఖ తనకు భారం కాదని, తానే కావాలని బాధ్యతగా తీసుకున్నానని తెలిపారు. "సమాజంలో అసమానతలు పోవాలంటే విద్యతోనే సాధ్యం. గత వైసీపీ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో వాస్తవాలకు దూరంగా పని చేసి విద్యా ప్రమాణాలను దిగజార్చింది. సీబీఎసఈ విధానంపై ఎలాంటి కసరత్తు చేయలేదు. ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వకుండా, విద్యార్థులను సన్నద్ధం చేయకుండానే రాష్ట్రవ్యాప్తంగా 1000 ప్రభుత్వ పాఠశాలల్లో సీబీఎసఈ సిలబ్‌సను ప్రవేశపెట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ పాఠశాలల్లోని విద్యార్థులకు మాక్ టెస్ట్ నిర్వహిస్తే 90 శాతం మంది ఒక సబ్జెక్ట్‌లో ఫెయిలయ్యారు. అందుకే సీబీఎసఈని తాత్కాలికంగా వాయిదా వేశాం. విద్యారంగంలో దశల వారీగా సంస్కరణలు అమలుచేస్తాం. గత ప్రభుత్వంలో మాదిరిగా రాజకీయ పార్టీల రంగులు, ఫొటోలు లేకుండా విద్యార్థులకు ఇచ్చే స్కూల్ కిట్లను సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో అందజేస్తున్నాం. ప్రచార పిచ్చితో ఫొటోలు, రంగులకు గత ప్రభుత్వం చేసిన వృథా ఖర్చులు రూ.1000కోట్ల వరకు తగ్గించాం" అని లోకేశ్ అన్నారు.

**ఒక్క స్కూలూ మూతపడదు :** "జగన్ తమ కుటుంబ సభ్యులు, వైసీపీ కార్యకర్తలను యూనివర్సిటీలకు వీసీలుగా నియమించుకున్నారు. మా ప్రభుత్వం వచ్చాక ఐఐటీ ఖరగ్‌పూర్, ఎన్ఐటీ వరంగల్ లాంటి ప్రఖ్యాత విద్యాసంస్థలలో పనిచేసిన వారిని తీసుకువచ్చి వీసీలుగా నియమించాం. వాళ్లెవరూ మాకు బంధువులు కాదు.. మిత్రులూ కాదు. విశ్వవిద్యాలయాలకు పూర్వవైభవం తీసుకురావడం కోసం వీసీల నియామక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా పూర్తిచేశాం. వైసీపీ ప్రభుత్వ నిర్వాకంతో ఐటీఐ, పాలిటెక్నిక్‌లలో ప్రవేశాలు 69శాతానికి పడిపోయాయి. కేజీ నుంచి పీజీ వరకు కరిక్యులాన్ని పటిష్ఠం చేస్తాం. బాగా పనిచేసే ఉపాధ్యాయులను విదేశాలకు పంపించి శిక్షణ ఇప్పిస్తాం. టీచర్ల కోసం అమరావతిలో వరల్డ్ క్లాస్ ట్రైనింగ్ అకాడమీని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాలను పారదర్శకంగా రూపొందిస్తున్నాం. బదిలీలు, ప్రమోషన్ల కోసం టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్‌ను అమలులోకి తెస్తాం. గంజాయి, డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు విద్యాసంస్థల్లో ఈగల్ కమిటీలు ఏర్పాటు చేస్తాం. ప్రతి స్కూల్‌లో మొక్కలు పెంచేందుకు గ్రీన్ క్లబ్‌లను ఏర్పాటు చేస్తాం.ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం 125 భవిత సెంటర్లు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశాం" అని లోకేశ్ వివరించారు. అంతకుముందు టీడీపీ ఎమ్మెల్సీలు వేపాటి చిరంజీవిరావు, కంచర్ల శ్రీకాంత్, బీటీ నాయుడు, దువ్వారపు రామారావు, పీడీఎఫ్ ఎమ్మెల్సీ కె.ఎస.లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో తీసుకురావాల్సిన మార్పులపై సూచనలు చేశారు.

## మనసు విప్పుతారా ?

తమ ప్రభుత్వం పనితీరు పట్ల ఎంతమేరకు సంతృప్తిగా ఉన్నారు అన్నది మరో చర్చగా ఉంది. ఒక్కసారిగా ఏమైనా ఆకాశం నుంచి తీసుకుని వచ్చి ఇస్తారని ఎవరూ అనుకోరు. అదే సమయంలో ప్రజలకు చెప్పింది చేయాలి. వారికి ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి అన్నది కూడా ఉంటుంది. మరి కూటమి ప్రభుత్వంలో ఆ విధంగా సాగుతోందా అన్నది కూడా అంతా చర్చిస్తున్నారు. సూపర్ సిక్స్ హామీలు పెద్దగా నెరవేరక పోవడం సమస్యలు గతంలో ఉన్నవి అలాగే సాగడంతో పాటు కూటమి అధికారంలోకి వచ్చినా కొన్ని చోట్ల పాత విధానాలే అమలు అవుతున్నాయన్నది ఉంది. మరి పవన్ కళ్యాణ్ తాను కూటమి తరఫున ఇచ్చిన హామీలను నెరవేర్చే పనిలో సక్సెస్ అయ్యారా ఆ విషయంలో ఆయనలో ఎంత వరకూ సంతృప్తి ఉంది అన్నది కూడా అంతా ఆలోచిస్తున్నారు. ఒక విధంగా చూస్తే జనసేనలో ఏదో తెలియని అంతర్మథనం కలుగుతోందా అన్నది కూడా ఉంది. తాజాగా జనసేనలో నంబర్ టూ గా ఉన్న నాదెండ్ల మనోహర్ అయితే ఎలాంటి మొహమాటాలకూ తావు లేకుండా జనసేన వల్లనే కూటమి ఏర్పాటు అయిందని చెప్పారు. అంతే కాదు పవన్ కనుక తలచుకుని ఉండకపోతే అధికారం కూడా దక్కేది కాదని అన్నారు. చంద్రబాబు సీఎం కావడం వెనక పవన్ కృషి ఉందని అన్నారు. పవన్ కి తలలో నాలికగా ఉండే నాదెండ్ల మనోహర్ ఈ విధంగా మాట్లాడారు అంటే కచ్చితంగా పవన్ కూడా ఆ విధంగా నా భావిస్తున్నారా అన్న చర్చ కూడా సాగుతోంది. కూటమి అధికారంలోకి వచ్చాక రొటీన్ రాజకీయం సాగుతోంది అన్నది ఉంది. వైసీపీ హయాంలో జరిగిన తప్పులే ఇపుడూ జరుగుతున్నాయి అన్నది ఉంది. ఇదే విధంగా సాగితే ఇబ్బందుల్లో పడతామన్నది కూడా ఉంది.

ఈ క్రమంలో పవన్ జనసేన ఆవిర్భావ సభలో ఏమి మాట్లాడుతారు అన్నది చర్చగా ఉంది. ఆయన మనసు విప్పి మాట్లాడుతారా అన్నది కూడా అంతా ఆలోచిస్తున్నారు. పవన్ కళ్యాణ్ నిజానికి పొలిటీషియన్ గా కంటే సాధారణ వ్యక్తిగానే ప్రతీ విషయం మీద రియాక్ట్ అవుతారు. ఆయనలో ఎక్కడో మధ్యతరగతి మనిషి స్వభావం ఉందని అంటారు. అంతే కాదు సగటు జీవి ఆలోచనలు ఆయనకు ఉన్నాయి. అందువల్ల చాలాకాలంగా మీడియాకు దూరంగా ఉంటూ వస్తున్న ఆయన ఇపుడు జనసేన పార్టీ పండుగలో తన మనసులోని మాటలను ఏమైనా పంచుకుంటారా అన్న చర్చ అయితే సాగుతోంది. ఏది ఏమైనా జనసేన సభలో పవన్ స్పీచ్ ఏమి ఇస్తారు ఆయన వ్యాఖ్యలు ఏ విధంగా ఉంటాయి అవి ఎంతలా సంచలన రేపుతాయి అన్నది మాత్రం ఇపుడు అంతటా చర్చగా ఉంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## సోము రూటులో మాజీ ఎంపీ

సీనియర్ నేత అయిన సోముకు పదవి దక్కింది. దాంతో ఇపుడు మరో సీనియర్ నేత మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు కూడా తొందరలోనే ఏదో ఒక కీలక పదవిని అందుకుంటారు అని అంటున్నారు. ఆయన కూడా బీజేపీ పెద్దలకు చాలా కావాల్సిన వారుగా ఉన్నారు. దాంతో బీజేపీ వీరి విషయంలో కచ్చితంగా కూటమి ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి అయినా కీలక పదవులలో కూర్చోబెడుతుందని అంటున్నారు. అలా జీవీఎల్ కి కూడా రానున్న రోజులలో ఏపీ నుంచి ఖాళీ అయ్యే రాజ్యసభ సీటు ఏదైనా కంఫర్మ్ చేయిస్తారా అన్న చర్చ సాగుతోంది. జీవీఎల్ మంచి వక్తగా ఉన్నారు. పార్టీ గురించి గట్టిగా ఆయన జనంలోనూ మీడియాలోనూ ఉంచగలిగే నేత. తెలుగు ఇంగ్లీష్ హిందీలలో ఆయనకు పట్టు ఉంది. ఆయనకు నిజానికి 2024 ఎన్నికల్లో విశాఖ ఎంపీ సీటు దక్కాల్సి ఉంది. కానీ అప్పటి రాజకీయ సమీకరణల వల్లనే అది సాధ్యపడలేదు. జీవీఎల్ ని విశాఖ వెళ్ళి పనిచేసుమని చెప్పిది కూడా బీజేపీ కేంద్ర పెద్దలే అని అంటారు. అటువంటిది జీవీఎల్ ఏ పదవి లేకుండా ఉంటే కేంద్ర పెద్దలు కూడా ఆగుతారా అన్నది కూడా చర్చకు వస్తున్న విషయం. ఆయనను మంచి పొజిషన్ లో ఉంచే బాధ్యతను కేంద్ర పెద్దలు తీసుకుంటారు అన్న నమ్మక మయితే సోము వీర్రాజు పదవితో అందరిలో కలుగుతోందిట. అంతే కాదు మరో కీలక నేత రాయలసీమకు చెందిన విష్ణు వర్ధన్ రెడ్డికి కూడా ఎమ్మెల్సీ అవకాశం ఫ్యూచర్ లో రావచ్చు అని అంటున్నారు. ఆయనను కూడా రాయలసీమలో కీలక నేతగా బీజేపీ చూస్తోంది. ఆయన కూడా విద్యార్థి రాజకీయాల నుంచి బీజేపీలో ఉన్నారు. దాంతో ఆయన వర్గం కూడా తమ చాన్స్ ఎపుడో ఒకపుడు అని ఆలోచిస్తూ ఆశ పడుతోందిట. ఇక పీవీఎన్ మాధవ్ ని ఈ ఏడాది జూన్ నాటికి ఏపీ బీజేపీ ప్రెసిడెంట్ గా నియమిస్తారు అని అంటున్నారు. ఆయనకు ఈ పదవి ఇవ్వడం ద్వారా బీసీలకు చేరువ కావడమే కాకుండా ఆరెస్సెస్ నేపథ్యం నుంచి ఉన్న వారికి పదవులు కట్టబెట్టడం అన్న సంప్రదాయాన్ని కంటిన్యూ చేస్తుందని అంటున్నారు. ఈ విధంగా చూస్తే బీజేపీలో యాంటీ టీడీపీ బ్యాచ్ కి పదవులు దక్కవు. ఇక వారు సైడ్ లైన్ లోనే అని అనుకున్న వారంతా ఖంగు తినేలా సోము వీర్రాజుకు పదవి దక్కడంతో బీజేపీలో ఎవరికి అయినా చాన్స్ రావచ్చు అని అంటున్నారు. కేంద్ర పెద్దలు ఏపీ మీద ఫుల్ ఫోకస్ పెట్టిన క్రమంలో పదవుల విషయంలో మొదటి నుంచి పార్టీ గొంతు వినిపించేవారికే అని అంటున్నారు.

## ఇంకా మిగిలేవుంది

రచ్చ ఎక్కువవుతోంది. పార్టీలో అవమానాలు ఎదురవడం వల్లే రాజకీయాల నుంచి వైదొలిగానని చెబుతున్న విజయసాయిరెడ్డి అధినేత జగన్ చుట్టూ ఉన్న కోటరీపై రగిలిపోతున్నట్లు చెబుతున్నారు. ఈ రోజు సీఐడీ విచారణ అనంతరం ఆయన చెప్పిన మాటలు పరిశీలిస్తే తన జోలికి ఎవరు వచ్చినా, అందరి జాతకాలు బయటపెడతాననే హెచ్చరికలు పంపినట్లు భావించాల్సివుందని అంటున్నారు. వరుస కేసులు, స్కాంల్లో పేరు బయటకు వస్తుందనే భయంతోనే రాజకీయాల నుంచి వైదొలిగినట్లు తనపై జరుతున్న ప్రచారాన్ని విజయసాయిరెడ్డి కొట్టిపారేశారు. భయం అనేది తన బ్లడ్ లోనే లేదని, భక్తి అనేదే మాత్రమే ఉండేదని చెప్పారు. ఇంతకు ముందు తమ నాయకుడు జగన్ అంటే భక్తి ఉండేదని, కానీ ఇప్పుడు కేవలం కలియుగ దైవం వెంకటేశ్వరుడిపై మాత్రమే భక్తి వుందన్నారు. తనకు వైసీపీలో ఎన్నో పదవులిచ్చారని, అంతకుమించి అవమానాలు ఎదుర్కొన్నానని వివరించారు. విజయసాయిరెడ్డి మాటలు పరిశీలిస్తే.. భవిష్యత్తులో ఎదురవబోయే పరిణామాలకు ఆయన ప్రిపేర్ అయినట్లే ఉందని అంటున్నారు. కేసుల్లో ఇరికిస్తున్నారనే కారణంతోనే వైసీపీకి విజయసాయి రాజీనామా చేశారా? గత ప్రభుత్వంలో తన పాత్ర ఏమీ లేకపోయినా, అన్ని విషయాల్లో తనను ఇరికించే కుట్ర చేస్తున్నారని విజయసాయి అనుమానిస్తున్నారని చెబుతున్నారు. అందుకే తనపై కుట్ర జరుగుతోందని చెప్పడానికి గతంలో కీలకంగా వ్యవహరించిన ఐఏఎస్ అధికారుల పేర్లు ప్రస్తావిస్తున్నారని చెబుతున్నారు. తనను గతంలో నిర్లక్ష్యం చేసినందుకు ఇప్పుడు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదనే సంకేతాలు ఆయన పంపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. లిక్కర్ స్కాంపై మీడియా ప్రశ్నిస్తే తనకు సంబంధం లేదనో.. విచారణ జరుగుతుందనో చెప్పవచ్చని, కానీ, నేరుగా కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అంతా చేశారని చెప్పడం చూస్తే వైసీపీకి స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వాలనే ఉద్దేశమే కనిపిస్తోందని అంటున్నారు. మాజీ సీఎం జగన్ తో అత్యంత సన్నిహితంగా మెలిగిన తనను ఆయనకు దూరం చేశారని పార్టీలోని కొందరు పెద్దలపై విజయసాయిరెడ్డి రగిలిపోతున్నారని అంటున్నారు. అధికారంలోకి వచ్చేవరకు తనను ఉపయోగించుకుని, చేతికి అధికారం వచ్చాక తనను సైడ్ చేయడాన్ని విజయసాయిరెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారని అంటున్నారు. అదేసమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మళ్లీ తనను A2 చేసేందుకు కుట్ర జరుగుతోందని ఆయన అంటున్నారు. అధికారం అనుభవించింది ఒకరైతే కేసులు తాను ఎదుర్కోవాలా? అవమానాలు తాను భరించాలా? అంటూ విజయసాయిరెడ్డి ఎదురు తిరుగుతున్నట్లు చెబుతున్నారు. అందుకే తొలిసారిగా జగన్ పైనా ఆయన విమర్శలు ఎక్కుపెట్టారంటున్నారు. విజయసాయిరెడ్డి వ్యాఖ్యల్లో కాస్త బెదిరింపు ధోరణి కూడా ఉండటం చూస్తే ఆయనపై నమోదైన కేసుల్లో అప్రూవర్‌గా మారిపోయే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయని అంటున్నారు.

## లొంగిపోయిన బోరుగడ్డ

రాజమహేంద్రవరం జైలులో లొంగిపోవాల్సిందేనని స్పష్టం చేసింది. న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి మంగళవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయగా, బోరుగడ్డ అనిల్ బుధవారం జైలులో లొంగిపోయారు. టీడీపీ నేతలు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, వారి కుటుంబ సభ్యులను దూషించిన కేసులో బోరుగడ్డ అనిల్ నిందితుడిగా ఉన్నాడు. ఈ కేసులో అరెస్ట్ అయిన అనంతరం కోర్టు రిమాండ్ విధించగా, తన తల్లి అనారోగ్యాన్ని పురస్కరించుకుని మధ్యంతర బెయిల్ పొందాడు. అయితే, ఈ బెయిల్ కోసం నకిలీ మెడికల్ సర్టిఫికెట్లు సృష్టించినట్టు పోలీసులు నిర్ధారించారు. ఈ నెల 1వ తేదీన నకిలీ పత్రాలతో మధ్యంతర బెయిల్ పొడిగించుకున్న అనిల్, మరోసారి పొడిగించుకునేందుకు చేసిన ప్రయత్నం కోర్టులో విఫలమైంది. హైకోర్టు మధ్యంతర బెయిల్ పొడిగించడానికి వీలులేదని తేల్చి చెప్పడంతో, చివరికి అతను రాజమహేంద్రవరం జైలులో లొంగిపోయాడు.

## ఇక ఆత్మహత్యే శరణ్యం

వేశారని కన్నీటిపర్యంతమయ్యారు. రెండు రోజుల్లో తనకు బెయిల్ రాకుంటే ఆత్మహత్యే శరణ్యమని న్యాయమూర్తి ఎదుట వాపోయాడు. ఇరు వైపులా వాదనలు విన్న జడ్జీ.. పోసానికి 14 రోజుల (మార్చి 26వ తేదీ వరకు) రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీంతో పోసానిని గుంటూరు జిల్లా జైలుకు తరలించారు పోలీసులు. కాగా, సీఐడీ దాఖలు చేసిన పీటీ వారెంట్‌ను కొట్టివేయాలని పోసాని దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. మరోవైపు, కర్నూలు జిల్లా ఆదోనిలో నమోదైన కేసులో పోసానికి మంగళవారం మొదటి అదనపు జూనియర్ జడ్జీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ క్రమంలో పీటీ వారెంట్ పై గుంటూరుకు తీసుకొచ్చిన అధికారులు.. సీఐడీ కోర్టులో హాజరుర్చారు. పోసాని కృష్ణమురళి తరఫున పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించారు. వ్యక్తిగత కోపంతోనే తనపై టీడీపీ అధికార ప్రతినిధి ఫిర్యాదు చేశారని పోసాని జడ్జీ ముందు తెలిపారు. ఈ కేసులో 111 సెక్షన వర్తించదని పేర్కొన్నారు. ఈ క్రమంలో జడ్జీ ముందు పోసాని కన్నీటిపర్యంతమయ్యారు. తాను తప్పు చేస్తే నరికేయండని అన్నారు. తన ఆరోగ్యం బాగోలేదని, తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని చెప్పారు. బెయిల్ రాకపోతే ఆత్మహత్యే శరణ్యమన్నారు. ఇరువైపులా వాదనలు విన్న జడ్జీ.. మార్చి 26 వరకు రిమాండ్ విధించారు.

## మచిలీపట్నంలో పేర్ని హల్చల్

రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని 33 సంవత్సరాల పాటు లీజ్ కు తీసుకొని అందులో అనుమతులు లేకుండా పార్టీ కార్యాలయాన్ని నిర్మించారని మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నగరపాలక సంస్థ అధికారులు ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. అంతేకాదు ఈ కార్యాలయం లోపలికి వెళ్లడానికి డ్రెయిన్ పై చేసిన ర్యాంప్ నిర్మాణాన్ని సైతం కూలగొట్టారు. తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదన్న పేర్ని నాని ఇక తాజాగా వైసీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం కోసం మళ్లీ డ్రైనేజ్ పైన ర్యాంప్ నిర్మించాలని ప్రయత్నిస్తున్న క్రమంలో అధికారులు అడ్డుకొని పోలీసులకు సమాచారం అందించారు. దీంతో బందరు డీఎస్పీ రాజా పార్టీ కార్యాలయం వద్దకు వెళ్లి పేర్ని నానితో చర్చలు జరిపారు. అయితే తమకు న్యాయస్థానం నుండి కానీ నగరపాలక సంస్థ నుండి గాని ఎటువంటి నోటీసులు ఇవ్వలేదని పేర్ని నాని తెలిపారు. కూటమి సర్కార్ తీరుపై పేర్ని నాని మండిపాటు కావాలని ఇది కక్ష సాధింపు చర్యలలో భాగంగా చేస్తున్న కుట్ర అని ఆయన ఆరోపించారు. అయితే పోలీసులు అనుమతులు లేని నిర్మాణం వద్ద ఎటువంటి కార్యక్రమాలు చేపట్టకూడదని ఆయనకు చెప్పి అక్కడి నుంచి పంపించే ప్రయత్నం చేశారు. అయితే ఆయన కూటమి సర్కార్ తీరుపై నిప్పులు చెరిగారు. మచిలీపట్నంలో చర్చనీయాంశంగా ఈ రచ్చ కోర్టులో ఉన్న అంశంపై తుది తీర్పు వచ్చేవరకు చట్ట ప్రకారం పార్టీ కార్యాలయంలో ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని పోలీసులు స్పష్టం చేశారు.

## అవంతి రాజకీయం

భీమునిపట్నం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి సత్తా చాటారు. భీమిలీ అంటేనే టీడీపీకి కంచుకోట. అలాంటి చోట రాజకీయాల గురించి పెద్దగా తెలియని అవంతి బంపర్ విక్టరీ కొట్టడంతో ఆయన సక్సెస్ రూట్ బలంగా సాగేందుకు వీలు అయింది. ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసినపుడు అందులో అవంతి కొనసాగి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ముద్రపడ్డారు. ఇక 2014 నాటికి తన రాజకీయ గురువు గంటా శ్రీనివాసరావుతో కలసి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ నుంచి 2014 ఎన్నికల్లో అనకాపల్లి ఎంపీగా అవంతి గెలిచి మరోసారి సత్తా చాటారు. ఆ విధంగా ఆయన అయిదేళ్ళ పాటు పార్లమెంట్ మెంబర్ గా ఒక వెలుగు వెలిగారు. కేంద్రంలో బీజేపీతో టీడీపీ పొత్తు ఉండడంతో పాటు ఏపీలో టీడీపీ అధికారంలో ఉండడంతో అవంతి శ్రీనివాస్ తన పలుకుబడిని బాగానే పెంచుకున్నారు. ఇక 2019 ఎన్నికల్లో కరెక్ట్ గా గురి చూసి మరీ వైసీపీలో చేరిపోయారు. వైసీపీకి అనుకూలంగా గాలి బలంగా వీస్తూండడంతో ఆయన ఆ పార్టీ టికెట్ సాధించి మరోమారు భీమిలీ నుంచి ఎమ్మెల్యే అయ్యారు. ఆ వెంటనే జగన్ ప్రభుత్వంలో మంత్రి కూడా అయ్యారు. ఆయనకు కీలకమైన టూరిజం శాఖ దక్కింది. దాంతో మూడేళ్ల పాటు అమాత్య హోదాలో చక్రం తిప్పారు. అయితే మంత్రి వర్గం పునర్ వ్యవస్థీకరణలో అవంతికి ఆ పదవి పోయింది. ఆనాటి నుంచి ఆయన పార్టీ తీరు పట్ల కొంత అసంతృప్తిని వ్యక్తం చేసేవారు అని అంటారు. ఇక 2024 ఎన్నికల్లో ఆయన వైసీపీ నుంచి భీమిలీలో మరోసారి పోటీ చేశారు. కానీ తొలిసారి భారీ ఓటమి ఆయనను పలకరించింది. ఒకనాటి తన రాజకీయ గురువు అయిన గంటా చేతిలోనే భారీ తేడాతో అవంతి ఓటమిని చవి చూశారు. వైసీపీలో ఓటమి చెందాక ఆయన ఆ పార్టీని కొద్ది నెలలలోనే వీడారు. ఆయన తన టీడీపీలో తిరిగి చేరాలని ప్రయత్నాలు మొదలెట్టాని ప్రచారం సాగింది. అయితే భీమిలీ నుంచి టీడీపీ తరఫున గంటా ఎమ్మెల్యేగా ఉండడంతో అది సాధ్యపడలేదని అంటున్నారు. ఇక జనసేనలో చేరాలని చూసినా అది కూడా వీలు కాలేదని అంటున్నారు. దాంతో అవంతి రాజకీయం అలా ఆగిపోయింది. ఇది ఆయన కోరుకున్న గ్యాప్ కాదని అంటున్నారు. అలా గ్యాప్ అయితే వచ్చేసింది. దాంతో అవంతి రాజకీయంగా వేచి చూసే ధోరణిలో ఉంటున్నారని చెబుతున్నారు. ఆయనకు విద్యా సంస్థలు ఉన్నాయి. దాంతో ఆయన వాటిని చూసుకుంటూ ప్రస్తుతం ఎక్కువ కాలం అక్కడే గడుపుతున్నారు అని అంటున్నారు.

# విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

గురువారం
మార్చి/13/2025


www.viswamvoice.com

## వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో యువత పోరు విజయవంతం

- భారీగా తరలి వచ్చిన విద్యార్థులు, యువత - విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బాకాయిలను, యువతకు నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలి - మాజీ మంత్రి బాపట్ల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మెరుగు నాగార్జున మరియు వైఎస్ఆర్సిపి నేతలు అడుగడుగునా పోలీసులు అడ్డగింతలు - విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలిచిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనేతలు - చంద్రబాబు సర్కార్పై నిరసన గళం విప్పిన విద్యార్థి సంఘాల నేతలు - యువత పోరు కార్యక్రమానికి తరలివచ్చిన విద్యార్థులు, యువత, మద్దతు తెలిపిన వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు - బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళీకృష్ణకు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేసిన వైఎస్సార్సీపీ నాయకులు



**బాపట్ల, విశ్వం వాయిస్ న్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో జిల్లా కేంద్రాలలో యువత పోరు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.బుధవారం బాపట్ల జిల్లా కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రివర్యులు డాక్టర్ మెరుగ నాగర్జున అధ్యక్షతన బాపట్ల జిల్లా పరిదిలోని అన్ని నియోజక వర్గాల ఇంచార్జిలు, ఎంపీటీసీలు,జెడ్పీటీసీలు, కౌన్సిలర్లు,సర్పంచ్లు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు,కార్యకర్తలు, విద్యార్థి,యువజన సంఘాల నాయకులు ప్రజలు యువత పోరు కార్యక్రమంలో పాల్గొని అనంతరం బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళీకృష్ణ కు విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని,నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని,నిరుద్యోగ భృతి చెల్లించాలని లేదా ఉద్యోగాలను కల్పించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిషత్తుతో చెలగాటం ఆడవద్దని, మెడికల్ కళాశాలను ప్రైవేట్ పరంచేయరాదని, ప్రభుత్వమే నిర్వహించాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో మాజీ ఉప సభాపతి బాపట్ల నియోజకవర్గం సమన్వయకర్త కోన రఘుపతి,వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వరికూటి అశోక్ బాబు రేపల్లె నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త అమ్మి రెడ్డి, పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త గాదే మధుసూదన్ రెడ్డి,చీరాల నియోజవర్గ సమన్వయకర్త కరణం వెంకటేష్ బాబు,బాపట్ల జిల్లా వైఎస్సార్సీపీ గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మెరుగ నాగార్జున మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నదని, అధికారం చేపట్టిన నాటి నుండి విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్ మెంట్ బాకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు వేమురు నియోజవర్గ సమన్వయకర్త వరికుటి అశోక్ బాబు మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో ప్రతి నియోజకవర్గం నుండి ప్రజలు స్వచ్ఛందంగా వచ్చారు.

## విద్యార్థులకు అత్యవసర వైద్య చికిత్స సిపిఆర్పై అవగాహన కార్యక్రమం



**కాకినాడ రూరల్ (కరప), విశ్వం వాయిస్ న్యూస్:** కరప మండలం వేళంగి గ్రామంలో ఉన్న మెర్లాస్ జిల్లా పరిషత్ హై స్కూల్కు బుధవారం 'ది లయన్స్ క్లబ్ ఆఫ్ వేళంగి' ఆధ్వర్యంలో విద్యార్థుల సౌకర్యార్థం 82వేల రూపాయలు విలువ గల 100 కుర్చీలను అందజేశారు. క్లబ్ ప్రెసిడెంట్ చంద్రు వెంకన్నరాయ చౌదరి సారథ్యంలో క్లబ్ మాజీ ప్రెసిడెంట్ డాక్టర్ బొండా వెంకన్నరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ బాదం బాలకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన చేతులమీదుగా పాఠశాలకు కుర్చీలను అందించారు. కార్యక్రమంలో భాగంగా కాకినాడ రంగరాయ వైద్యకళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ మరియు అమలాపురం కిమ్స్ మెడికల్ కాలేజ్ మాజీ డీన్ డాక్టర్ ఏఎస్ కామేశ్వరరావు పాఠశాల విద్యార్థులకు అత్యవసర వైద్య చికిత్స సిపిఆర్ పై అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, వాటిలో ముఖ్యంగా విద్యకు అధిక ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులు చిన్ననాటి నుండి అత్యవసర వైద్య చికిత్స అయిన సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలని, ఏదైనా ఆపత్కాల సమయంలో తమ తోటి వారికి గాని, ఎవరికైనా గాని ఏదైనా ప్రమాధం జరిగినపుడు ముందుగా ప్రాథమిక చికిత్స అందించి అనంతరం ఆసుపత్రికి తీసుకువెళ్ళగలిగేలా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బొండా సూర్యారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి, సభ్యులు మెర్లా రాజేంద్ర, బొడ్డు భాస్కర్ రామన్, ఇళ్ళ ఆదేష్, గరగా జెమి, జీలకర్ర దుర్గారావు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 12వ జనసేన ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయండి

### - మండల అధ్యక్షులు తోట స్వామి



**కొత్తపేట, రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** రావులపాలెం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చెయ్యాలని రావులపాలెం మండల అధ్యక్షులు తోట స్వామి పిలుపునిచ్చారు సమాజంలో రాజకీయాల్లో మార్పు కోసం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి.సినీ హీరో పవన్ కళ్యాణ్ 2014లో స్థాపించిన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు రేపు పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని చిత్రాడలో జరగనుందని తోట స్వామి తెలిపారు రావులపాలెంలో ఈ సందర్భంగా తోట స్వామి మాట్లాడుతూ మార్పు కోసం ప్రజా సేవ కోసం సమాజహితం కోసం 2014లో జన్మించిన జనసేన పార్టీ 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో నూరు శాతం ఘన విజయాలను సాదించిదన్నారు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మంచి భవిష్యత్తు కోసం తీసుకున్న ప్రతిజ్ఞను మరొకసారి పునరుద్ఘాటిద్దామని ఆయన అన్నారు గత ఏడాది జరిగిన ఎన్నికల్లో సాధించిన అద్భుతమైన విజయాల తర్వాత మొట్టమొదటి సారిగా జరగబోయే ఈ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు జనసేన కొత్తపేట నియోజకవర్గం ఇంచార్జి బండారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు వీర మహిళలు జన సైనికులు జన సేవకులు ప్రతీ గ్రామం నుండి అందరు కలిసిగట్టుగా పాల్గొని జనసేన ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలనీ ఆయన విజ్ఞప్తి చేశారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

- గవర్నమెంట్ హాస్పిటల్ నందు పేషెంట్లకు దుప్పట్లు,వస్త్రాలు పండ్లు పంపిణీ
- యువత పోరు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాజీ శాసనసభ్యులు చిర్ల జగిరెడ్డి రావుల పాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద వైయస్సార్సీపి జెండా ఆవిష్కరణ చేసి అనంతరం అక్కడి నుండి కొత్తపేట నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో కలిసి వెళ్లి కొత్తపేట గవర్నమెంట్ హాస్పిటల్ నందు గర్భిణీ స్త్రీలకు మరియు పేషెంట్లకు దుప్పట్లు,వస్త్రాలు మరియు పండ్లు పంపిణీ చేశా రు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా చేపట్టిన యువత పోరు కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి ర్యాలీగా అమలాపురం కలెక్టరేట్ వద్దకు చేరుకుని ఆర్డీవో కి వినతిపత్రం అందజేశారు.

## ఘనంగా రామచంద్రపురంలో వైసిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం

- ఎన్నో పోరాటాల నుండి పుట్టిన పార్టీ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ - నాడు పార్టీలుకు అతీతంగా పాలన నేడు ప్రతీకార దిశగా కూటమి పాలన - నాడు జగన్ పాలనలో అన్ని హామీలు అమలు.నేడు చంద్రబాబు కూటమి పాలనలో ఆలస్యం - ప్రజా పాలనలో ప్రజలే న్యాయ నిర్ణీతలు - రాబోయే రోజులులలో మళ్ళీ వైఎస్ఆర్ పార్టీ అధికారం - ఆశా భావన వ్యక్తం చేసిన పిల్లి సూర్యప్రకాష్



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రామచంద్రపురం పట్టణ కార్యాలయంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యువజన విభాగ అధ్యక్షులు పిల్లి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సూర్యప్రకాష్ మాట్లాడుతూ దాదాపు ఈ పార్టీ ఆవిర్భవించి 15 సంవత్సరాలు పూర్తిచేసుకుంటుంది.వై ఎస్ ఆర్ పార్టీ అంటేనే పోరాటాల నుంచి పుటుందని సూర్యప్రకాష్ అన్నారు.ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పరిపాలన పై ఏ విధంగా పరిపాలన చేస్తుందో తెలియచేప్పాడనికి నిదర్శనంగా నిరుద్యోగ మరియు విద్యార్థులతో ఫీజు పోరు బాట కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.వైసిపి పార్టీ రెండు చార్లు ప్రతిపక్షంలో ఉండగా, గెలిచిన ఒక సారి అయినా ఇచ్చిన హామీలు ఎక్కడ కూడా రాజి పడకుండా అమలు చేసిన ఘనత జగమోహన్ రెడ్డి మాత్రమే దక్కుతుందని అన్నారు.కానీ నేడు అనేక హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం నేడు అమలు చేయని వైనం.నాడు మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలో వున్నా సమయంలో పార్టీ చూడకుండా, కుల మతాలు చూడకుండా హోర్హుడైనా ప్రతి పౌరుడుకి సంక్షేమ పథకాలు అందేలా చూసారని సూర్యప్రకాష్ అన్నారు. అయితే నేడు అలాంటి పరిస్థితి లేదని అంటూ,సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రజల పక్షాన ప్రతీకార చర్యలు తీసుకుంటూ మన పార్టీ వాళ్ళుకె తప్ప వైసిపి పార్టీ వాళ్ళుకు ఏ పని చేయవద్దు అని చెప్పటం చాలా దురదృష్టకరమైన చర్యగా భావిస్తునని విమర్శించారు.ప్రజలు అన్ని గమనిస్తున్నారని ప్రజాస్వామ్యంలో ప్రతీకార తీర్చుకునే పార్టీలు ఎంతో కాలం ఉండదని,రాబోయే కాలంలో మళ్ళీ వైసిపై పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశభావం వ్యక్తం చేసారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు కూటమి ప్రభుత్వం ఏర్పడి 9నెలలు దాటినా ఇచ్చిన హామీలలో యువతకు నిరుద్యోగ భృతి, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ సకాలంలో చెల్లించని కారణంగా వైఎస్ఆర్సిపి చేపట్టిన యువత పోరు కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జిలు, ఎమ్మెల్సీలు,ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర మరియు జిల్లా నాయకులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, మున్సిపల్ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్, అనుబంధ విభాగ అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశానికి పల్లెలే పట్టుకొమ్మలు - గ్రామాభివృద్ధితోనే దేశాభివృద్ధి

- త్రాగు, సాగునీటి ఎద్దడి లేకుండా చూస్తాం
- ప్రతి సమస్యను పరిష్కరిస్తాం



**రామచంద్రపురం నియోజకవర్గం, కాజులూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారమే అంతిమ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని,గ్రామాల్లో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం అన్నారు.రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అసెంబ్లీ సమావేశాల్లో ఉన్నందున మంత్రి ఆదేశాల మేరకు గ్రామాల అభివృద్ధి,స్థానిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రామచంద్రపురం నియోజవర్గం కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలో జరిగిన మన గ్రామం – మన మంత్రి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశానికి పల్లెలే పట్టుకొమ్మలని, గ్రామాల అభివృద్ధి తోనే దేశాభివృద్ధి ముడిపడి ఉందన్నారు.గ్రామాల్లో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించి ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందన్నారు.ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలువురు స్థానికులు మాట్లాడుతూ గ్రామంలో వేసవిలో త్రాగు,నీటికి ఇబ్బంది పడుతున్నామని, అలాగే శివారు ఆయకట్టుకు సాగునీటి ఎద్దడి కూడా ఉందని పలువురు రైతులు సత్యం దృష్టికి తీసుకువచ్చారు. అలాగే అర్హులైన వారికి పింఛన్లు, వ్యక్తిగత కుళాయిలు మంజూరు చేయాలని,రేషన్ కార్డులు మంజూరు చేయాలని, సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. త్రాగునీటికి సంబంధించి ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు వివరిస్తూ గొల్లపాలెం గ్రామానికి త్రాగునీరు కోసం జల జీవన్ మిషన్ ద్వారా రూ.1.30 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని, ట్యాంకు నిర్మాణం పూర్తి చేసి ప్రస్తుతం 430 కుళాయిలు వేసామని, రెండున్నర కిలోమీటర్లు మేర పైప్ లైన్ వేయాల్సి ఉందని,పనులు వేగవంతం చేసి సమస్య వీలైనంత తొందరగా పరిష్కరిస్తామని తెలిపారు. సమస్యలన్నిటిని మంత్రి సుభాష్ దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానని సత్యం హామీ ఇచ్చారు.రైతులకు సాగు నీటి ఎద్దడి లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జె.రాంబాబు, హౌసింగ్ ఏఈ శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ పోతురాజు ప్రసన్న మౌనిక,వివిధ శాఖలకు చెందిన పలువురు అధికారులు,కూటమి నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాల కోసం అదనపు ఆర్థిక సహాయం

- ఎస్సీలు, బీసీలకు రూ.50 వేలు ,ఎస్టీలకు రూ.75 వేలు, పివిటిజి లకు లక్ష రూపాయలు.. - ఏప్రిల్ 2025లోగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న వారికి అదనపు ఆర్థిక లబ్ధి.. - జిల్లాలో 7,108 మందికి చేకూరనున్న లబ్ధి కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి.,



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** బుధవారం కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాతో కలిసి గృహ నిర్మాణ పథకంపై సమీక్షించారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2029 నాటికి అందరికీ ఇళ్ళు నిర్మించాలనే ధృఢ నిశ్చయం తో అసంపూర్తి ఇళ్ల నిర్మాణాల పూర్తికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి తెలిపారు. పీఎంఏవై గ్రామీణ్ 1.0, పి ఎం ఏ వై అర్బన్ 1.0 లో ఇళ్ళు మంజూరై. ఇంకనూ వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు యూనిట్ విలువకు అదనంగా ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉత్తర్వులు జివో నెం.9 తేది 10.03.2025 విడుదల చేయడమైన దన్నారు. జిల్లాలో దాదాపు 7,108 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీల గృహాలు వివిధ దశలలో నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. బి.సి. లు 4,852, ఎస్సీలు 2,131, ఎస్టీలు 125 మంది, లబ్ధిదారులు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. గృహనిర్మాణం పూర్తికి యూనిట్ విలువ రూ.1.80 లక్షలకు అదనంగా ఎస్సీలు, బీసీలు అందరికీ రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు, పివిటిజి(ఆదివాసి గిరిజనులకు) లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా అందిస్తుందని తెలిపారు. అయితే వీటి నిర్మాణాలను ఏప్రిల్ 2025 లోగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణం పూర్తి చేసుకొనే దశల వారీగా అదనపు మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాకు నేరుగా జమ చేస్తారన్నారు. ఈ మేరకు లబ్ధిదారులు ఇల్లు పూర్తి చేసుకోవడానికి తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని హౌసింగ్ పీడీ ఎన్ వి వి .సత్యనారాయణను కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సహాయం మంజూరి విషయాన్ని శాసనసభ్యులు , ప్రజాప్రతినిధులకు వివరంగా తెలియజేయాలని ఆయన ఆదేశించారు. ఈ నెల 18 నుండి 25 వరకు ప్రతి లబ్ధిదారుని ఇంటికి వెళ్లి వారు ఇళ్లు నిర్మించుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ నెల 20 వ తేదీ లోగా లబ్ధిదారులకు ఎఫ్టిఓ జనరేట్ చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె .వెంకట్రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎండిఓ లు, తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



## రేపు ఆత్రేయపురంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** విద్యుత్ సరఫరాకు అంతరాయం ఆత్రేయపురం సెక్షన్. ది 14 .03 .2025 శుక్రవారం 11 కెవి లొల్ల ఫీడర్ నందు ట్రీ ట్రిమ్మింగ్ మరియు లైను మరమ్మత్తుల నిమిత్తం 11కె వి లొల్ల ఫీడర్ పరిధిలోగల లొల్ల, వాడపల్లి, మెర్లపాలెం మరియు ఆత్రేయపురం గ్రామాలకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగును. కావున విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించవలసిందిగా కోరుచున్నాము అని కె.రాంబాబు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్ డివిజన్, అమలాపురం వారు తెలియజేశారు.




## అమలాపురంలో వైసిపి పోరుబాట

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** కలెక్టర్ కార్యాలయం వద్దకు వందలాదిమంది కార్యకర్తలు. పార్లమెంట్ ఇంచార్జ్ విశ్వరూప్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కుడుపూడి సూర్య నారాయణ, మాజీ ఎమ్మెల్యేలు గొల్లపల్లి సూర్యారావు, పొన్నాడ సతీష్‌కుమార్, చిర్ల జగ్గిరెడ్డి, నాయకులు పిల్లి సూర్యప్రకాష్, పినిపే శ్రీకాంత్, కుంచే రమణారావు, చెల్లు బోయిన శ్రీనివాసరావు, వంటెద్దు నాయుడు, దంగేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్

గురువారం 13/ మార్చి/2025
www.viswamvoice.com






# సౌర విద్యుత్ వినియోగం ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రత్యేక శిక్షణ

**- కొత్తపేట నియోజకవర్గ నిరుద్యోగ యువతి, యువకులకు శుభవార్త**




**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజనలో భాగంగా సౌర విద్యుత్ వినియోగం. ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం జరగనుంది. రావులపాలెంలో 10 రోజుల పాటు జరగనున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని మీ పరిధిలోని నిరుద్యోగ యువతీ, యువకులకు సద్వినియోగం చేసుకునేలా కోరుతున్నాం అన్నారు.ఆసక్తి,అర్హత గలవారి వివరాలు, బయోడేటా ఈ కింద తెలిపిన మెయిల్ ఐడీకి పంపించాల్సిందిగా మనవి. విద్యార్హతలు: ఐటీఐ, డిప్లొమా (ఎలక్ట్రికల్), బీటెక్(ఈసీఈ / ఈఈఈ)దరఖాస్తులకు చివరి తేదీ:15 మార్చి 2025 మెయిల్ ఐడీ : bandarusanjeevoffice@gmail.com. మొబైల్ నెంబర్ : 9603623868. శిక్షణ తరగతులు నిర్వహించు స్థలం : రావులపాలెం బాయ్స్ హై స్కూల్ నందు జరుగును అని తెలియజేశారు.బండారు సంజీవ్ కార్యాలయం రావులపాలెం.

# మాయ మాటలు నమ్మే పరిస్థితుల్లో నేటి యువత లేదు


**- యువత పోరు కాదు.. దగా పోరు**



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** వైసిపీ యువత పోరు పేరుతో తలపెట్టిన కార్యక్రమం చాలా హాస్యాస్పదంగా ఉందని తెలుగుదేశం పార్టీ మండల పార్టీ ప్రెసిడెంట్ కంఠంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. 2014- 2019 అప్పటి టిడిపి పాలనలో 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయెంబర్స్ మెంట్ ఇస్తే. జగన్‌రెడ్డి పాలనలో దానిని కుదించి కాలయాపన చేస్తూ 7 లక్షల పేద విద్యార్థులను మోసగించింది మీరు కాదా అంటూ ఘాటుగా విమర్శించారు.ఇంకా సిగ్గు లేకుండా వైసిపి నేతలు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పెట్టిన బకాయిల వలన డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ట్రిబుల్ ఐటీ ఇతర కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు ఎన్నో అష్టకష్టాలు పడ్డారని గుర్తుచేశారు.ఉన్నత విద్య చదివే అవకాశం లేకుండా విద్యార్థులు ఎన్నో ఉద్యోగ అవకాశాలు కోల్పోయారన్నారు. ఐదు సంవత్సరాల్లో ఏడాదికి నాలుగు విడతలు ఎగ్గొట్టి కేవలం ఫీజులకే 4,271 కోట్ల రూపాయలు బకాయిలు పెట్టింది మీరు కాదా అంటూ ప్రశ్నించారు. ఇవ్వని ఫీజులకు కూడా పెద్ద పెద్ద ప్రకటనలు ఇచ్చుకుని దగా కొట్టింది అప్పటి వైసీపీ ప్రభుత్వం కాదా అంటూ శ్రీనివాసరావు మండిపడ్డారు మీ మాయ మాటలు నమ్మే పరిస్థితుల్లో నేటి యువత లేదని మీకు తెలియదా అని ప్రశ్నించారు.

# అయోడిన్ లోపం లేకుండా చూడండి

**- అంగన్వాడి, ఆశ వర్కర్లకు..**
**- కోనసీమ జిల్లా ఐజిడి కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** శిశు మరణాలు లేకుండా తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండేలా అవగాహన కల్పిస్తూ వారికి పోషకాహారం అందేలా చూడాల్సిన బాధ్యత ఆశ వర్కర్లు, అంగన్వాడి వర్కర్ల మీద ఉందని మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్ అన్నారు. బుధవారం మండపేట కామాక్షి కళ్యాణ మండపంలో కోనసీమ జిల్లా ఐజిడి కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, కిషోర్ బాలికలకు, పూర్తిస్థాయిలో అందించి, అదేవిధంగా వారికి ఆహారపు అలవాట్లలో అవగాహన కల్పించి అంగన్వాడి, ఆశా వర్కర్లు వారి ఆరోగ్య ఎదుగుదలకు తోడ్పడాలని ప్రకాష్ అన్నారు. ముఖ్యంగా శిశు మరణాలను అరికట్టాలని ఆయన కోరారు. అయోడిన్ లోపంతో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. కోనసీమ జిల్లా ఐజిడి కో-ఆర్డినేటర్ కే శ్రీనివాస్ మాట్లాడుతూ మండపేట, రామచంద్రపురం, కపిలేశ్వరపురం మండలాలు, మున్సిపాలిటీలో పని చేస్తున్న ఆశా వర్కర్లకు రెండు రోజులు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఈయన మాట్లాడుతూ అయోడిన్ లోపం వల్ల వచ్చే ఇబ్బందులు ఆశా వర్కర్లకు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బుంగ సంజయ్ మాదిగ, ఓ ఆర్ డబ్ల్యు సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఆకస్మిక తనిఖీ

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం శ్రీ కృతివేంటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ రామకృష్ణ ఆధ్వర్యంలో అకాడమిక్ ఆడిట్ నిర్వహించడం జరిగింది. కళాశాల విద్యాశాఖ నియమించిన డాక్టర్ ఎం ఆర్ గౌతమ్ జువాలజీ లెక్చలర్ మరియు రాజ మండ్రి ఆర్ట్స్ కాలేజ్ డాక్టర్ వి.నారాయణరావు కెమిస్ట్రీ లెక్చరర్,పెరుమాళ్ళపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి అకాడమీ అడ్వైజరైనారు.ఈ సందర్భంగా అధ్యాపకులు మరియు అన్ని డిపార్ట్మెంట్ యొక్క అకాడమిక్ రికార్డులను తనిఖీ చేయడం జరిగింది.అనంతరం ఏర్పాటు చేయబడిన ఎగ్జిట్ మీటింగ్లో అకాడమిక్ అడ్వైజర్స్,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని అభినందిస్తూ తగుచూచన తెలియజేశారు. కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ శ్రీనివాస్, అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బందిని అభినందించారు.



### బోధనా సామర్థ్యాలను మెరుగుపర్చేందుకే
# టీచ్ టూల్ అబ్జర్వేషన్


**- ఈ నెలాఖరుతో టీచ్‌టూల్ అబ్జర్వేషన్స్ ముగింపు**
**- ఎల్ఎఫ్ఈ స్టేట్ అసోసియేట్ డైరెక్టర్ నేహా నాయర్**



**ఐ.పోలవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఉపాధ్యాయుల్లో బోధనా సామర్థ్యాలను మెరుగు పర్చేందుకే టీచ్ టూల్ అబ్జర్వేషన్స్ పాఠశాలల్లో చేపట్టినట్లు లీడర్‌షిప్ ఫర్ ఈక్విటీ(ఎల్ఎఫ్ఈ) స్టేట్ అసోసియేట్ డైరెక్టర్ నేహా నాయర్ తెలిపారు. ఐ.పోలవరం మండలం మురముళ్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలను నేహానాయర్‌తో పాటుగా, ఎల్ఎఫ్ఈ సీనియర్ ప్రోగ్రామ్ మేనేజరు టి.విజయ, సమగ్ర శిక్షా అకడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నేహా నాయర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 1,88.269 అబ్జర్వేషన్స్ పూర్తయ్యాయన్నారు. కాంప్లెక్స్ సమావేశాలను మరింత మెరుగ్గా తీర్చిదిద్దేందుకు క్షేత్ర స్థాయిలో కాంప్లెక్స్‌ల పని తీరును పరిశీలిస్తున్నట్లు ఎల్ఎఫ్ఈ ప్రోగ్రామ్ మేనేజరు టి. విజయ తెలిపారు. వారి వెంట ఎల్ఎఫ్ఈ తూర్పుగోదావరి, కోనసీమ జిల్లా కోఆర్డినేటర్లు ఆషిక్ ఆలీ బేగ్, వివేక్‌లు ఉన్నారు.

### ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే
## కొంతమేర ప్రమాదాలను అరికట్టవచ్చు

**- కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్**




**కొత్తపేట, ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** ఆలమూరు మండలం మడికి నుండి రావులపాలెం మండలం గోపాలపురం వరకు గల 216వ నెంబరు జాతీయ రహదారిపై ఎక్కువ ప్రమాదాలు జరిగే (బ్లాక్ స్పాట్) ప్రదేశాన్ని రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ టౌన్ సిఐ శేఖర్ బాబు, ఆలమూరు ఎస్సై ఎం అశోక్ లతో కలిసి కొత్తపేట డిఎస్పి ఎస్ మురళీమోహన్ పరిశీలించారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చించారు. అలాగే రావులపాలెం ఏపీఎస్ఆర్టీసీ డిపోలో గల సీసీ కెమెరాలను పరిశీలించారు.

# పేద ప్రజల కోసం పోరాటం చేసే ఏకైక పార్టీ

**- సంక్షేమం వైసీపీతోనే సాధ్యం - మండపేటలో వైసిపి ఆవిర్భావ దినోత్సవం**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** పేదల పక్షాన నిలిచి పోరాటం చేసే ఏకైక పార్టీ తమదని మండపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి పేర్కొన్నారు. పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కలిసి పార్టీ జెండాను చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గారాణి, రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు, వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి లు ఆవిష్కరించారు. రాష్ట్రంలో అన్ని వర్గాలు సంతోషంగా ఉండాలన్నదే వైసీపీ లక్ష్యమని చైర్ పర్సన్ పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, ప్రజల సమస్యల కోసం పోరాడే పార్టీ వైసీపీ అని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ జిల్లా అధ్యక్షుడు, సీనియర్ నేత వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి పేర్కొన్నారు. వైసీపీ 15వ ఆవిర్భావ వేడుకలు మండపేటలో టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. వైసీపీ కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ దుర్గారాణి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు, పట్టాభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కేక్ కటింగ్ చేసి అభిమానులకు పంచారు. పట్టాభి మాట్లాడుతూ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అడుగు జాడల్లో పయనించి వచ్చే ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో కపిలేశ్వరపురం జడ్పీటీసీ పుట్టపూడి వీర వెంకట సత్యనారాయణ (అబ్బు), ఎంపీపీలు మేడిశెట్టి సత్యవేణి, నౌడు వెంకటరమణ, కౌన్సిలర్లు నీలం దుర్గమ్మ, జొన్నపల్లి విజయలక్ష్మి, పిల్లి శ్రీనివాస్, పోతంశెట్టి ప్రసాద్, మారిశెట్టి సత్యనారాయణ, మందపల్లి రవి, మెండు బాపిరాజు, నాయకులు దూలం వెంకన్నబాబు,గారపాటి అశోక్, పిల్లా వీరబాబు, సిరిపురపు శ్రీను, నక్కా సింహాచలం, పెంకే గంగాధర్, కొప్పిరెడ్డి పద్మావతి, పలివెల మధు, షేక్ గౌస్ మొహిద్దిన్, షేక్ అర్షద్,పంపన పద్మారావు, తాతపూడి రాజేష్, అబ్బిరెడ్డి వీర్రాజు, శెట్టి నాగేశ్వరరావు, పెంకే వెంకట్రావు, ముక్కపాటి కోటేశ్వరరావు, జొన్నపల్లి సత్తిబాబు, వెలగల సత్య నారాయణ రెడ్డి, టేకుముడి శ్రీను, కొడమంచిలి భాస్కరరావు, తణుకు అశోక్, శేకా సత్యనారాయణ, కోళ్ల శ్రీనివాస్, బిళ్ళగుత్తి అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ వేలం పాటలు పూర్తి

**- గత ఏడాది కంటే రు 24 వేలు అధికం - వేలం దక్కించుకున్న చింతల శ్రీనివాస్**
**- మేకల కబేళ నిర్వహణ దక్కించుకున్న మహమ్మద్ అతవుర్ రెహమాన్**




**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట సర్దార్ వేగుళ్ళ వీర్రాజు మున్సిపల్ మార్కెట్ ఆశీల పాటలు బుధవారం మున్సిపల్ కమిషనర్ టివి రంగారావు ఆధ్వర్యంలో ఆయన ఛాంబర్ లో నిర్వహించారు. మండపేట టౌన్ లోని మార్జిన్, మార్కెట్ లో ఫీజు లు వసూలు కోసం వేలం నిర్వహించారు. మండపేట కు చెందిన చింతల శ్రీనివాస్ అత్యధికంగా రు 26.50 లక్షలు కు దక్కించుకున్నారు.గత ఏడాది రూ 26.26 లక్షలకు నంది కోళ్ల శ్రీనివాస్ దక్కించుకోగా ఈ ఏడాది చింతల శ్రీనివాస్ రూ 24 వేలు అధికంగా పాడి వేలం దక్కించుకున్నారు.చింతల శ్రీనివాస్ కు పోటీగా బొడ్డు వెంకట లక్ష్మి రు 26.40 లక్షలు, శేషపల్లి రాజు రూ 26.30 లక్షలకు వేలం లో పాడారు. హెచ్చు పాట దారుడైన చింతల శ్రీనివాస్ కు పాట దక్కినట్లు కమిషనర్ టివి రంగారావు,అర్ వో జె వీ ఎస్ శాస్త్రి లు తెలిపారు.అలాగే మేకల కబేళ నిర్వహణ పాట గత ఏడాది సయ్యద్ రహీల్ సుల్తానా రు 1.03 లక్షలకు పాడు కున్నారు.ఈ ఏడాది మహమ్మద్ అతవుర్ రెహమాన్ రూ 1.12 లక్షలకు వేలం లో సొంతం చేసుకున్నారు. అర్ ఐ లు అందే శ్రీనివాస్, వీ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమలాపురంలో వైసిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం హైస్కూల్ సెంటర్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైసిపి కార్యకర్తలు నాయకుల నడుమ వైసీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వైసిపి పార్టీ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు పినిపే విశ్వరూప్. ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు. వైసీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు. జడ్పిటిసి గెడ్డం సంపద రావు.వైసీపీ పార్టీ పట్టణ అధ్యక్షుడు సంసాని బుల్లి నానీ. రెడ్డి సత్య నాగేంద్ర మని నాయకులు కుడుపూడి బాబు. పినిపే శ్రీకాంత్.ఒంటెద్దు వెంకన్న నాయుడు. గోవ్వాల రాజేష్. కముజు రమణ. కేతా భాను తేజ. ఉం డ్రువెంకటేష్. దాసరి అరుణ. దంగేటి రుద్ర. చెల్లి బోయిన నాని. తోరం గౌతమ్. మెల్లేటి సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు

### వాకర్స్ హెల్త్ క్లబ్
## నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** వాకర్స్ హెల్త్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ఎం.ప్రభావతి, అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు.రెండవసారి వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన బోణంసత్యవరప్రసాద్. కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ గోకరకొండ నాగేంద్ర,103 జిల్లా గవర్నర్ సప్పా నాగేశ్వరరావు, వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షులు డాక్టర్ పి శర్మ , బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు అల్లాడి శరత్ బాబు, హెల్త్ క్లబ్ గౌరవాధ్యక్షులు డాక్టర్ బి.రాఘవేంద్రరావు, డాక్టర్ సి.హెచ్. విష్ణుమూర్తి తదితరులు.. నూతన కార్యవర్గంలో.. బూరగాయల శివరామకృష్ణ కార్యదర్శిగా, పడాల నాయుడు కోశాధికారిగా, నూకల సత్యనారాయణ ఉపాధ్యక్షునిగా, చింతలపూడి సత్తిబాబు, గుర్రం రామకృష్ణ, మోకా వెంకట సుబ్బారావు లు సభ్యులుగా ప్రమాణ స్వీకారం.చేసారు



## తాళ్లరేవులో ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవం

**- జడ్పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్ ఆధ్వర్యంలో**

**తాళ్ళరేవు, విశ్వంవాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం లోని స్థానిక సంతపేట సెంటర్లో వైయస్సార్ విగ్రహం వద్ద వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవం స్థానిక జెడ్పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్ మరియు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షుల ఆధ్వర్యంలో ఘనంగా బుధవారం నిర్వహించారు. స్థానిక నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో మండల వైకాపా శ్రేణులు కేకును కట్ చేసి వైసిపి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లరేవు జడ్పిటిసి దొమ్మేటి శామ్యూల్ సాగర్ కాదా గోవింద్ కుమార్ మండల ఇతర వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పండురులో రచ్చబండ కార్యక్రమం

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ రూరల్ నియోజకవర్గం పండురు గ్రామంలో బుధవారం సాయంత్రం రాష్ట్ర పౌర సరఫరా శాఖ మత్యులు నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిథిగా కాకినాడ రూరల్ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులైన కొంత మంది వ్యక్తులు మాట్లాడారు, వారి సమస్యలను మరియు ఊరు అభివృద్ధి కోసం పనులను సూచించారు. వారు కోరు కున్న పనులను సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని మనో హర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్మార్ట్ మీటర్లను తిరస్కరించండి

**- ప్రజా చైతన్యయాత్రలో సిపిఎం పిలుపు**



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రజా సమస్యలను ప్రజల నుంచి తెలుసుకుని అవగాహన చేసుకోవడానికి, సమస్యల పరిష్కారానికి ప్రజా పోరాటాలు నిర్వహించడానికి రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్ర కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెంలో గత రెండు రోజులుగా సాగుతుంది. ప్రజల నుండి అనేక సమస్యలు వెల్లువెత్తుతున్నాయి. వాటిని సీపీఎం నాయకులు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ముఖ్యంగా ఇంద్రపాలెంలో ఇప్పటికే వ్యాపార సంస్థలకు విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించారని వాటి ఉద్దేశం వాటి పని తీరు ప్రజలకు అవగాహన లేక తీవ్ర ఆందోళనకు గురౌతున్నారని తెలిపారు. డిపాజిట్లు పేరుతో భారాలు ప్రారంభమయ్యాయని భవిష్యత్తులో పెరిగే విద్యుత్ బిల్లుల భారాలు తట్టుకోలేమని ప్రజలు ఆందోళన వ్యకం చేస్తున్నారు. ఈ యాత్రలో పార్టీ నాయకులు సిహెచ్. అజయ్ కుమార్, పెద్దింశెట్టి రామకృష్ణ, టి రాజా, సూర్యం, వాసంశెట్టి చంద్రరావు, అనంత, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం తీరుపై వైసీపీ యువత పోరు



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** యువతకు మేలు చేస్తానని చెప్పి గద్దెనెక్కి 9 నెలలు దాటినా వారికోసం ఎటువంటి హామీలు అమలు చేయ కుండా, అభివృద్ధి కార్యక్రమాలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైకాపా యువత పేరుతో పోరుకు దిగారు. బుధవారం కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా వైసీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తమ నిరసన తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రామలింగేశ్వరరావు (రాజా) మాట్లాడుతూ గత తొమ్మిది నెలల కిందట అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమయిందని దుయ్యబట్టారు. అలాగే విద్యార్థులకు ఇవ్వవలసిన అమ్మ ఒడి, మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం, నిరుద్యోగ భృతి, డీఎస్సీ కానీ అమలు చేయలేదని కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఇటువంటి వాటిని ప్రశ్నించకుండా కొంతమంది ఆవిర్భావ సభలు పెట్టుకోవడం శోచయమని తెలిపారు. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు తప్పా రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన చర్యలు తీసుకోవడంలేదని రాజా దుయ్యబట్టారు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేపడితే తమ అధినేత వైఎస్ జగన్ ఆదేశం మేరకు ప్రజలకు ఈ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై తమ నిరసన వినిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, వంగా గీత, తోట నరసింహం ముద్రగడ పద్మనాభం, నాయకులు దవులూరి దొరబాబు, రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, సుంకర శివప్రసన్న తదితరులు పాల్గొన్నారు అంతకు ముందు కాకినాడ బాలా త్రిపుర సుందరి ఆలయం వద్ద ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండా ఎగురువేసి అనంతరము దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ నుండి పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయమునకు బయలుదేరారు. అనంతరం అక్కడ తమ నిరసనను వ్యక్తం చేసి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలికి వినతి పత్రం అందించారు.

## పిఠాపురంలోని చిత్రాడలో జరగనున్న జనసేన పార్టీ

**- 12వ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చెయ్యాలి**
**- మండల అధ్యక్షులు తోట స్వామి**



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** రావులపాలెం.జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చెయ్యాలని రావులపాలెం మండల అధ్యక్షులు తోట స్వామి పిలుపునిచ్చారు సమాజంలో రాజకీయాల్లో మార్పు కోసం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి. సినీ హీరో పవన్ కళ్యాణ్ 2014లో స్థాపించిన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఈ నెల 14 తేదీన పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని చిత్రాడలో జరగనుందని తోట స్వామి తెలిపారు బుధవారం నాడు రావులపాలెంలో ఈ సందర్భంగా తోట స్వామి మాట్లాడుతూ మార్పు కోసం ప్రజా సేవ కోసం సమాజహితం కోసం 2014లో జన్మించిన జనసేన పార్టీ 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో నూరు శాతం ఘన విజయాలను సాదించిదన్నారు

## పోలేకుర్రులో సిసి రోడ్ నిర్మాణం

**- రోడ్డు పనులు ప్రారంభించిన టిడిపి నాయకులు జక్కల ప్రసాద్‌బాబు**

**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** తాళ్ళరేవు మండలం పోలేకుర్రు పంచాయతీ పరిధిలోని పోలేకుర్రు యాదవ పేట కాలనీలో ఎమ్మెల్యే గ్రాంట్ నుంచి విడుదలైన నిధుల ద్వారా బుధవారం రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఈ రోడ్డు నిర్మాణ పనులను ముమ్మిడివరం నియోజకవర్గం ఎస్సీ సెల్ ప్రతినిధి



జక్కల ప్రసాద్ బాబు కొబ్బరికాయ కొట్టి రోడ్డు పనులు

ప్రారంభించారు. గ్రామంలో సిసి రోడ్డు ప్రభుత్వం ఏర్పడిన తక్కువ సమయంలోనే రోడ్డు వేయడం పట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేసి, తెలుగుదేశం పార్టీ నాయకులకు ముమ్మిడివరం నియోజకవర్గ శాసనసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం మరియు పోలేకుర్రు పంచాయితీ నాయకులు జక్కల ప్రసాద్ బాబు, గ్రామ కమిటీ అధ్యక్షుడు వడ్లమూరి సతీష్, వూడా రాంబాబు, నిమ్మకాయల మూర్తి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## హెూరెత్తిన యువత పోరు నిరసన


**- అధిక సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులు, యువత**
**- తరలి వెళ్ళిన వైసిపి శ్రేణులు**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** వైసిపి ఆద్వర్యంలో అమలాపురం లో బుదవారం నిర్వహించిన యువత పోరు నిరసన కార్యక్రమం కు మండపేట నుండి వైసిపి శ్రేణులు అభిమానులు తరలి వెళ్ళారు. మండపేట నియోజక వర్గ వైసిపి ఇన్ ఛార్జ్,ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు విజయవాడ లో అధినేత జగన్మోహన్ రెడ్డి తో కలిసి నిరసన లో పాల్గొన్నారు. కాగా ఫీజు రీయింబర్స్మెంట్, నిరుద్యోగ భృతి,మెడికల్ కాలేజ్ లు ప్రైవేటీకరణ పై కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని నిరసిస్తూ తలపెట్టిన యువత పోరు కార్యక్రమంలో మండపేట మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి పాల్గొన్నారు. మండపేట పట్టణ వైఎస్ఆర్సీపీ కార్యాలయం నుండి నాయకులు,కార్యకర్తల తో కలిసి ర్యాలీగా వెళ్ళారు.మాజీ ఎమ్మెల్యేలు చిర్ల జగ్గిరెడ్డి,పినిపే విశ్వరూప్,మండపేట నియోజకవర్గ నాయకులు కర్రి పాపారాయుడు లతో కలిసి కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి కూటమి ప్రభుత్వంగా ఏర్పడి 9నెలలు అయిన ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోనూ సరైన కేటాయింపులు చేయకుండా చంద్రబాబు రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేశారన్నారు.దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టి ఎంతో మంది పేద విద్యార్థులు ఉన్నత చదువులు అందేలా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కపిలేశ్వరపురం ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, నౌడు వెంకటరమణ,కౌన్సిలర్లు మందపల్లి రవి,మాజీ ఏ.ఎం.సీ చైర్మన్లు సిరిపురపు శ్రీను, నక్కా సింహాచలం, వైఎస్ఆర్సీపీ నాయకులు దూలం వెంకన్నబాబు, యారమాటి వెంకన్న బాబు, సాధనాల శివ భగవాన్,యర్రగుంట అయ్యప్ప, జొన్నపల్లి సత్తిబాబు, పలివేల సుధాకర్, కొనల బోస్,వెలగల సత్యనారాయణ రెడ్డి, పలివెల మధు, కుడుపూడి రాంబాబు, వంగా శ్రీను,పాలంగి కిషోర్, పోలిశెట్టి గణేష్,అబ్బిరెడ్డి వీర్రాజు,యర్రంశెట్టి నాగేశ్వరరావు, పసలపూడి సత్తిబాబు, పసలపూడి శ్రీనివాస్,రుద్రక్షుల చిన్న వీర్రాజు,కట్టా మురళీ, కుక్కల రాంబాబు, పిప్పర సంపత్ రావు,మరివాడ సూరిబాబు, జిత్తుగ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన జయకేతనం సభను విజయవంతం చేద్దాం..

**- నాయకులు బోండా సూర్యారావు**
**- గరగా జెమి పిలుపు**




**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** ఈ నెల 14న పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ గ్రామంలో జరగబోయే12 వ ఆవిర్భావ జయ కేతనం సభలో మన జనసేన నాయకులు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాలతో కాకినాడ రూరల్ నియోజకవర్గం గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ ఆహ్వానం మేరకు కాకినాడ రూరల్‌లో ఉన్న ప్రతి జన సైనికులు వీర మహిళలు జనసేన నాయకులు అభిమానులు అందరూ పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## సాహసాలు, పోరాటాలు, త్యాగాల ప్రతిరూపమే 'జయకేతనం'

**- జనసేన పార్టీ ఆవిర్భావ సభకు 'జయకేతనం'గా నామకరణం - ఉమ్మడిగా సాధించిన 100 శాతం స్ట్రైక్ రేట్ ఉత్సవమే ఆవిర్భావ సభ - ప్రవేశ ద్వారాలకు ముగ్గురు మహనీయుల పేర్లు - ఇతర రాష్ట్రాల నుంచి సభకు వచ్చే వారికి ప్రత్యేక ఏర్పాట్లు - ప్రత్యేకంగా రూపొందించిన సభ పోస్టర్లు ఆవిష్కరించిన పార్టీ పీఏసీ చైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** ఎందరో త్యాగాలు, మరెందరో పోరాటాలు, ఇంకెందరో త్యాగాలతో జనసేన పార్టీ 2024 సార్వత్రిక ఎన్నికల్లో సాధించిన 100 శాతం స్ట్రైక్ రేట్ విజయాన్ని ఒక ఉత్సవంలో జరుపుకొనేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు పార్టీ పీఏసీ చైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచించిన మేరకు ఆవిర్భావ దినోత్సవాన్ని 'జయకేతనం' సభగా నామకరణం చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 14వ తేదీన పిఠాపురంలోని చిత్రాడ వేదికగా జరగబోతున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాకినాడలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లో బుధవారం ఆయన విలేకరుల సమావేశం లో మాట్లాడారు. ఈ సందర్భంగా సభకు జయకేతనం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "జనసేన పార్టీ మొదటి నుంచి జాతీయ నాయకులను, చరిత్రలో నిలిచిపోయిన గొప్ప వారిని గుర్తు పెట్టుకునేలా ఏ కార్యక్రమం అయినా రూపొందించి ముందుకు వెళుతుంది. దీనిలో భాగంగా ఆవిర్భావ దినోత్సవ సభకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచన మేరకు జయకేతనంగా నామకరణం చేశాం. ఇక సభ స్థలానికి వెళ్లే మూడు ప్రవేశ ద్వారాలకు ఈ ప్రాంతానికి ఎంతో పేరు తెచ్చిన ముగ్గురు గొప్ప వ్యక్తుల పేర్లు పెట్టుకుని వారిని గౌరవించుకుంటున్నాం. మొదటి ద్వారానికి పిఠాపురం రాజాగా ఎన్నో విద్యాలయాలకు స్థలాలు, నిధులు దానం, ఈ ప్రాంతంలో ఎంతోమందికి అక్షర కాంతులు నింపిన పిఠాపురం రాజు శ్రీ రాజా సూర్యారావు బహుదూర్ పేరును, అలాగే రెండో ప్రవేశ ద్వారానికి మరో వితరణ శీలి విద్యా సంస్థలకు, ధార్మిక, సేవా కార్యక్రమాలకు తన సంపాదన దానం ఇచ్చిన మల్లాడి సత్యలింగం నాయకర్ పేరును, అపర అన్నపూర్ణగా పేరుగాంచిన జనసేన పార్టీ ఏ కార్యక్రమం చేసిన ప్రత్యేకంగా స్మరించుకొనే డొక్కా సీతమ్మ పేరును మూడో ద్వారానికి పెట్టాలని పవన్ కళ్యాణ్ సూచించారు.

**తుది దశకు ఏర్పాట్లు**

సభ అద్భుతంగా జరిగేలా ఇప్పటికే పార్టీ నాయకులతో వివిధ కమిటీలను ఏర్పాటు చేసి ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద ఎత్తున కార్యకర్తలు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. మన సంప్రదాయాలు ప్రతిబింబించేలా, జనసేన పార్టీ పోరాటాలు తెలిసేలా సాంస్కృతిక కార్యక్రమాలను రూపొందించాం. అలాగే పార్కింగ్ ఏర్పాట్లు భోజన వసతి ఏర్పాట్లను పక్కాగా చేశాం. పోలీసుల సహకారం తీసుకొని సభను విజయవంతం చేసేందుకు తగిన విధంగా సన్నద్ధం అయ్యాం" అన్నారు.

**మీడియాకు ప్రత్యేక ఏర్పాట్లు: పిడుగు హరిప్రసాద్, శాసన మండలిలో ప్రభుత్వ విప్**

ఈ సందర్భంగా శాసనమండలిలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పిడుగు హరి ప్రసాద్ మాట్లాడుతూ "పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి మీడియాకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నాం. వారికి ప్రత్యేక గ్యాలరీతోపాటు వారి విధులకి అవసరమైన సాంకేతిక సదుపాయాలు కల్పిస్తున్నాము. సమావేశంలో ఎమ్మెల్యేలు పంతం నానాజీ, గిడ్డి సత్యనారాయణ, పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, పార్టీ పీఏసీ సభ్యులు కోన తాతారావు, జనసేన నాయకులు చల్లా లక్ష్మి, ఆకేపాటి సుభాషిణి, వై.శ్రీనివాస్, ఇర్రంకి సూర్యారావు పాల్గొన్నారు.

### జనసేన ఆవిర్భావ దినోత్సవ

## సభకు తరలి రండి

**- జనసేన ఆవిర్భావ సభ పబ్లిసిటీ, డేకరేషన్ కమిటీ సభ్యులు గొర్లి నాగేశ్వరరావు పిలుపు**



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఈ నెల 14న పిఠాపురం నియోజకవర్గం చిత్రాడలో జరగనున్న జనసేన ఆవిర్భావ దినోత్సవానికి జన సేన నాయకులు జనసైనికులు, వీర మహిళలు అభిమానులు అందరూ తరలిరావాలని జనసేన ఆవిర్భావ సభ పబ్లిసిటీ, డెకరేషన్ కమిటీ సభ్యులు, విజయవాడ డివిజినల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల సంఘం సభ్యుడు గొర్లి నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. శంఖవరం మండలం కొంతంగి కొత్తూరులో బుధవారం ఆవిర్భావ సభ ప్రచార రథాన్ని జిల్లా జనసేన కార్యదర్శి నల్లల రామకృష్ణ, టెలికం అడ్వైజరీ బోర్డు సభ్యులు, జనసేన నేత మేకల కృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ హలో ప్రత్తిపాడు... చలో చిత్రాడ ... అంటూ ప్రత్తిపాడు నియోజకవర్గం జనసైనికులకు నాగేశ్వరరావు పిలుపును ఇచ్చారు. కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం పిఠాపురం నియోజకవర్గం చిత్రాడలో 14 ఎకరాల సువిశాల ప్రాంగణంలో 10 లక్షల మంది జన సైన్యంతో అత్యంత వైభవంగా నిర్వహించనున్న జనసేన 12 వ ఆవిర్భావ దినోత్సవ సభను జయప్రదం చేసేందుకు ఉత్సాహంగా తరలి రావాలని నాగేశ్వరరావు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పబ్లిసిటీ, డెకరేషన్ కమిటీ సభ్యులు గౌతు లక్ష్మి, శంఖవరం మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తలపంటి అప్పారావు (బుజ్జి) తదితరులు పాల్గొన్నారు.

**ఆవిర్భావ సభలకు ఆహ్వాన ప్రచార రథాలు ప్రారంభం**

ఈ నెల 14న పిఠాపురం నియోజకవర్గం చిత్రాడలో జరగనున్న జనసేన ఆవిర్భావ దినోత్సవ సభకు జనసైనికులు, అభిమానులు తరలి రావాలని జనసేన రాష్ట్ర సంయుక్త కార్య దర్శి మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబీ) కోరారు. ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడి గ్రామంలో మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబి) ఏర్పాటు చేసిన ప్రచార రథాలను ప్రత్తిపాడు నియోజకవర్గ పరిశీలకులు అమ్మిశెట్టి వాసు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నాయకులు లకనం శ్యామ్ ప్రసాద్ ప్రారంబించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా జనసేన పార్టీ ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు కరణం సుబ్రహ్మణ్యం, జిల్లా టెలికం అడ్వైజరీ బోర్డు సభ్యుడు మేకల కృష్ణ, శంఖవరం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గాబు సుభాష్, ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన నాయకులు, వీర మహిళలు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహిళల టైలరింగ్ శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ ఎంపీడీవో ఎం. భారతి

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** స్వయం ఉపాధి పథకం కింద మహిళలకు టైలరింగ్ లో శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ఎం భారతి అన్నారు. ఈ సందర్భంగా ఎంపీడివో ఎం.భారతి మాట్లాడుతూ 2024 25 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెనుకబడిన తరగతులు బి సి ఎస్ వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన తరగతులు ఈ డబ్ల్యూ ఎస్ వారికి అనగా ఆర్యవైశ్య, రెడ్డి, క్షత్రియ, కమ్మ, బ్రాహ్మణ్, ఈ. బి.ఎస్ వర్గములు కాపు సామాజికముల వర్గముల వారికి అనగా కాపు తెలగ, బలిజ, ఒంటరి సామాజిక వర్గాల వారికి చెందిన మహిళలకు భవిష్యత్తుపై భరోసా పెంచేలా చేయడం జరుగుతుందన్నారు.



## 14 న ఆర్యాపురం శ్రీ కృష్ణ చైతన్య ఆశ్రమంలో ధ్వజస్తంభ పునఃప్రతిష్ట

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఈనెల 14'న ఆర్యాపురం శ్రీ కృష్ణ చైతన్య మిషన్, ఆశ్రమంలో శ్రీ కృష్ణ చైతన్య మహా ప్రభువుల 538 ఆవిర్భావ , ధ్వజస్తంభ పునః ప్రతిష్ట మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ ఇన్చార్జి శ్రీపాద హరిదాసు బ్రహ్మచారి తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 5 గంటలకు నగర సంకీర్తన,8 గంటలకు స్వామివారికి అభిషేకం,అర్చన శృంగార హారతి,10 గంటలకు హోమం, పూర్ణాహుతి, ధ్వజస్తంభం పునః ప్రతిష్ట మహోత్సవం జరుగనుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 6.30 నుంచి వర్తమాన ఆచార్య భక్తికంకణ వన మహారాజ్ చే మహాప్రభువుల లీలా ప్రవచనం,మహా అభిషేకం,108 రకాల పిండివంటలతో మహారాజభోగం,హారతి,హోలీ, తీర్థప్రసాద వితరణ జరుగుతాయని, భక్తులంతా కార్యక్రమాల్లో పాల్గొనాలని శ్రీపాద హరిదాసు బ్రహ్మచారి తెలిపారు.



## 2029లో జగన్ ముఖ్యమంత్రి కావడం తధ్యం- కంటే

### - బూరుగుపూడిలో వైఎస్ఆర్సిపి 15వ ఆవిర్భావ దినోత్సవం





**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:** మండలంలోని బూరుగుపూడి గ్రామంలో జిల్లా వ్యవసాయ సలహామండలి మాజీ సభ్యులు కంటే వినయ్ తేజ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం బూరుగుపూడి పార్క్ వద్ద స్వర్గీయ వైయస్సార్ విగ్రహానికి కంటే వినయ్ తేజ, కంటే సత్తిబాబు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వైయస్సార్ పార్టీ జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వినయ్ తేజ మాట్లాడుతూ చంద్రబాబు బూటకపు హామీలు నమ్మి ప్రజలు ఎన్డీఏకి పట్టం కట్టారని, 8 మాసాలలోనే ప్రజలకు ఎన్డీఏ అసమర్ధత పాలనపై విరక్తి కలిగిందన్నారు. రానున్న 2029 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి అధికారం చేజెక్కించుకొని, ముఖ్యమంత్రి పదవి అధిరోహించడం ఖాయ మన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అసెంబ్లీలో వైసిపికి ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా, ఏకపక్షంగా వ్యవహరించడంపై ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. దావోస్ వెళ్లి ఆర్భాటం తప్ప, ఎంవోయూలు జరిగాయ అని ప్రశ్నించారు. అనంతరం బైక్ ర్యాలీతో రాజమహేంద్రవరం వైఎస్ఆర్సిపి కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కంటే వినయ్ తేజ, పెనుగుల ప్రకాశం, కంటే సత్తిబాబు, ఏడిద పండు, సుబ్బారావు, చొంగ వెంకటేశ్వరరావు, కిషోర్, జి శివ, కే శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### ఎటువంటి అనుమతులు లేకుండా నల్లగొండ గ్రామంలో

## యథేచ్ఛగా అక్రమ గ్రావెల్ తవ్వకాలు



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం నల్లగొండ గ్రామంలో రెవెన్యూ పరిధిలో గ్రావెల్ అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ఎటువంటి అనుమతులు లేకుండా కొందరు వ్యాపారులు రేయింబవళ్లు దర్జాగా తవ్వి తరలించేస్తున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. ఫిర్యాదులు చేస్తున్నా రెవెన్యూ,గనుల శాఖ అధికారులు పట్టించుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

నియోజకవర్గ నాయకుడు పేరు చెప్పి అక్రమార్కులు తవ్వకాలు జరుపుతు న్నాయన్న ఆరోపణలు బలంగానే ఉన్నాయి. గ్రావెల్ తవ్వి ట్రాక్టర్ల ద్వారా,లారీలు ద్వారా యథేచ్ఛగా తరలి స్తున్నారు. నల్లగొండ, కేశవరం, పురు షోత్తపట్నం, నాగంపల్లి గ్రామాల్లో గ్రావెల్ కొండలు,అక్రమంగా తవ్వేస్తున్నా అనుమతులు లేకుండా వేల క్యూబిక్ మీటర్లు ఎర్రమట్టి,గ్రావెల్ తవ్వేస్తూ లక్షాలాది రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొడు తున్నారు. నల్లగొండ గ్రామంలో ఉన్న ఎస్సీ,ఎస్టీ డీ పట్టా భూముల్లో సర్వే నెంబర్ 196/ఏ34లో వంకర లక్ష్మికి చెందిన పొలంలో యజమాని అనుమతి లేకుండా,మైనింగ్ శాఖ,రెవెన్యూ అధి కారులు అనుమతి లేకుండా గ్రావెల్ కొండలు, గుట్టలు తవ్వే స్తున్నారు. తవ్వేసిన గ్రావెల్ కొండలు చూసి దళిత రైతులు ఆవేదన చెందుతున్నారు. ఏది ఏమైనా ఇలాంటి అక్రమ గ్రావెల్ తవ్వకాలు జరగకుండా మండల అధికారులు,జిల్లా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని బాధిత రైతులు కోరుతున్నారు.

## వ్యాధుల పట్ల అవగాహన ఎంతో ముఖ్యం

### - పీఎంపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు



**నిడదవోలు, విశ్వం వాయిస్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో ప్రథమ చికిత్సలు అందించే పీఎంపీలు వ్యాధులను గుర్తించడంలో ప్రాథమిక వైద్యం అందించడంలో అవగాహన ఎంతో ముఖ్యమని పీఎంపీ జాతీయ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు అన్నారు. బుధవారం నిడదవోలు హోటల్ ఆనంద్ ఇన్ లో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్) నిడదవోలు మండలం ఆధ్వర్యంలో వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు మాట్లాడుతూ పల్లె ప్రాంత ప్రజలకు మేలైన ప్రాథమిక వైద్యం అందాలంటే అధునాతన వైద్య విధానాలపై అవగాహన అవసరమని అన్నారు. జాతీయ ఉపాధ్యక్షులు,రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు మాట్లాడుతూ నిడదవోలు నూతన కమిటీ ఏర్పడి ఈరోజుకి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది నిర్వహించిన కార్యక్రమాలకు కమిటీ ని అభి నందించారు. ఈ సదస్సులో న్యూరాలజిస్ట్ డాక్టర్ బలభద్ర వెంకట రాజు మాట్లాడుతు మెదడు సంబంధిత వ్యాధులను ప్రాధమిక స్థాయిలో గుర్తించగల్గితే చికిత్స అందించడం సులభమని ,బ్రెయిన్ స్ట్రోక్ లో తొలి మూడు గంటల సమయంలో ఈ గోల్డెన్ హవర్ లో చికిత్స అందించగల్గితే పక్షవాతం బారిన పడకుండా కాపాడవచ్చని అన్నారు. గ్యాస్ట్రోఎంట రాలజిస్ట్ డాక్టర్ బలభద్ర రఘువీర్ మాట్లాడుతూ జీర్ణకోశ వ్యాధులయిన గ్యాస్ట్రిక్, పెప్టిక్,డ్యుడనల్ అల్సర్ల గురించి, కాలేయ వ్యాధులయిన కామెర్లు, హెపటైటీస్ బి,ప్యాటి లివర్ వ్యాధుల గురించి వివరించారు. కార్డియోలజిస్ట్ డాక్టర్ ఎన్ వినోథ్ కుమార్ మాట్లాడుతూ హృదయసంబంధ వ్యాధులను గుర్తించడంలో కీలకమైన విషయాలను తెలిపారు. నేటి కాలంలో యువత కూడా హార్ట్ ఎటాక్ లకు గురవ్వడానికి కారణం వ్యాయామం లేకపోవడం,నేటి ఆహారపు అలవాట్లేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి దేవానందం, మండల కార్యదర్శి పాంద్రాకుల వీర వెంకట సత్యనారాయణ, కోశాధికారి పేరూరి దాన శంకరం,సైదాని పండు, సఖినేటిపల్లి సురేష్, పీహెచ్ సత్యనారాయణ మూర్తి, గోవిందరావు, కోరుపల్లి సూర్యకుమారి తదితరులు హాజరయ్యారు. అనంతరం వైద్యనిపుణులను సభ్యులు ఘనంగా సత్కరించారు.


### కుటుంబాల మధ్యలో మద్యం దుకాణం పై స్థానికుల అర్జీ పరిశీలించిన ఎక్సైజ్ అధికారులు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం చిన్న కొండేపూడి మెయిన్ రోడ్డును ఆనుకొని రాజస్థాన్ ఎలక్ట్రికల్ షాప్ ప్రక్కసందులో జనవాసాల మధ్య మద్యం దుకాణం పెట్టడం వలన అక్కడ స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నామని పి.జి.ఆర్. ఎస్ లో ఫిర్యాదు చేశారు. ఆ ప్రాంతంలో బ్యాంకులు, కిరాణా షాపులు, జనరల్ స్టోర్స్, వివిధ రకాలైన షాపులు ఉన్నాయి. ఆ కారణంగా అక్కడ జనసంచారం ఎక్కువగా ఉంటుంది. ఆడవాళ్లు బయటకు వచ్చి నిత్యవసర సరుకులు కొనుక్కునే చోటు అక్కడే ఉండడం వలన మద్యం షాపును వ్యతిరేకిస్తున్నామని స్థానికులు తెలియజేశారు. చిన్నపిల్లలు బస్సులు ఎక్కి దిగే చోటు కూడా అక్కడే ఉందని, గతంలో అక్కడ మద్యం త్రాగడానికి వచ్చేవారు అసత్య వాక్యాలు చేస్తూ ఘర్షణలు దిగిన సందర్భాలు ఉన్నాయని, గత ప్రభుత్వంలో కూడా మద్యం ప్రకాణాలను తొలగించాలని జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని అన్నారు. గీత కార్మికులకు కూటమి ప్రభుత్వం షాపు కేటాయించడంతో ఆ ప్రాంతంలో మరల షాపు నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నారని మద్యం దుకాణం ఏర్పాటు వ్యతిరేకిస్తూ స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు నేపథ్యంలో ఎక్సైజ్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేశారు. ఈ దర్యాప్తులో కోరుకొండ ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాసరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

### - జనసేన నాయకుడు మట్ట వెంకటేశ్వరరావు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సీనియర్ జనసేన పార్టీ నాయకుడు మట్ట వెంకటేశ్వరరావు మండల ప్రజలకు పిలుపునిచ్చారు. మండల సమావేశం నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన పిఠాపురంలో నియోజకవర్గం చిత్రాడ గ్రామం వద్ద 12వ ఆవిర్భావ సభను ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్వహించ తలపెట్టిన సభను విజయవంతం చేయాలని మండల ప్రజలను వెంకటేశ్వరరావు కోరారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సుమారు 25 వేల మంది వివిధ వాహనాలపై సభకు బయలుదేరి వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు,కార్యకర్తలు విజయవంతం చేయడంలో సహకరించాలని వెంకటేశ్వరరావు కోరారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆదేశాల మేరకు ఆవిర్భావ సభను విజయవంతం చేయుటలో జనసైనికులు నడుం బిగించాలని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారని వెంకటేశ్వరరావు అన్నారు. రాజానగరం నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణతోనే సాధ్యమవుతుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. నాయకులు,కార్యకర్తలు,వీర మహిళలు,జన సైనికులు ప్రత్యేక ఆహ్వానితులు అని అన్నారు.

### వేద పండితుల ఆధ్వర్యంలో

## ఘనంగా నరసన్న సదస్యం

### - అలరించిన చిన్నారులకు కూచిపూడి నృత్యం






**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా బుధవారం వేద పండితుల ఆధ్వర్యంలో సదస్యం కార్యక్రమానికి ఘనంగా నిర్వహించారు. బుధవారం స్వామివారి కల్యాణమహోత్సవాల లో భాగంగా మూడో రోజు ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎస్వి రంగరాజ బట్టర్ ఆధ్వర్యంలో వేద పండితులు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి "సదస్యం" (స్వామి, అమ్మకి) ఆశీర్వచనం కార్యక్రమాన్ని వేద మంత్రాచరణలతో అత్యంత ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి ద్వారా భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. కళ్యాణ్ మహోత్సవంలో భాగంగా ధవలేశ్వరం శివ బాలాజీ కూచిపూడి నృత్యం, అటకా శ్రీలత ఆధ్వర్యంలో ప్రదర్శించిన కూచిపూడి భక్తులు ఎంతగానో ఆకర్షించింది.

ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారం పర్య ధర్మకర్త ఎస్వి రంగరాజ బట్టర్, వేద పండితులు పవన్ కుమార్ ఆచార్యులు, గిరిధర్, సంతోష్, రాంజీ, కటకం చలం భక్తులు పాల్గొన్నారు.

### షెడ్యూల్డ్ ప్రాంతంలో గిరిజనేతరులకు

## ఇళ్ల నిర్మాణం చట్ట విరుద్ధం

- **ఆదివాసీ జేఏసీ డిమాండ్**
- **షెడ్యూల్డ్ ప్రాంత నిబంధనలకు విరుద్ధంగా అసెంబ్లీలో వ్యాఖ్యలను చేసిన ఎమ్మెల్యే శిరీష దేవిని భర్త్ రఫ్ చేయాలి.**



**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:** షెడ్యూల్డ్ ప్రాంతంలో గిరిజనేతరులకు ఇళ్ల నిర్మాణం చట్ట విరుద్ధం అని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేవీపట్నం మండలం, ఇందుకూరు-1లో జరిగిన సమావేశంలో తెల్లం శేఖర్ మాట్లాడుతూ నిన్న జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల్లో రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవీ షెడ్యూల్డ్ ప్రాంతంలో 1952 నుండి నివాసముంటున్న గిరిజనేతరులకు పక్క గృహాలు మంజూరు చేయాలన్న వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ పోరాట యోధులు పోరాటాలు ఫలితంగా వచ్చిన షెడ్యూల్డ్ ప్రాంతంలో 1917,1959,1970 భూ బదలాయింపు చట్టాలకు విరుద్ధంగా పెసా చట్టాలకు విరుద్ధంగా గిరిజనేతరులు శాశ్వత నివాసాలు ఏర్పరచుకో కూడదన్న నిబంధన ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవీకి గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ఉదాహరణకు పోలవరం జాతీయ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం కారణంగా ముంపుకు గురైన గిరిజనేతరలకు షెడ్యూల్ ప్రాంతం ఏజెన్సీ మన్యంలో శాశ్వత పక్క గృహాలు నిర్మించకుండా ప్రభుత్వమే మైదాన ప్రాంతంలో ఉన్న గోకవరం మండలం,కృష్ణుని పాలెం పంచాయితీలో పక్కా శాశ్వత గృహాలు నిర్మించారన్న సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవీ ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీలో గిరిజనేతరులకు అనుకూలంగా పక్కా శాశ్వత గృహాలు షెడ్యూల్డ్ ప్రాంతంలో నిర్మించాలన్న వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలన్నారు. లేదంటే భవిష్యత్తులో ఆదివాసి ప్రజానీకమే ఓటుతో తగిన బుద్ధి చెబుతారన్నారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,ఆదివాసీ జేఏసీ మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు, ఆదివాసీ మహాసభ ఆర్గనైజర్ అరగంటి వీరభద్ర రెడ్డి,కుంజం వెంకటరమణ,అరగంటి నాగిరెడ్డి,కుళ్ల రామిరెడ్డి,కుళ్ల చిరంజీవి రెడ్డి,కుళ్ల చిట్టబ్బాయి రెడ్డి,చెదల లచ్చిరెడ్డి,తాల్లూరి కన్నారెడ్డి,కెచ్చెల దేవిశ్రీ ప్రసాద్ రెడ్డి,కెచ్చుల చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం ఇంత వరకు ఎందుకు అమలు చేయలేదు





- చాలామందిని ఈ పథకం నుంచి తొలగించే ప్రయత్నం
- భేషరతుగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి
- ప్రజాగ్రహానికి గురికాముందే బుద్ధితెచ్చుకోవాలి
- కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మార్గాని భరత్
- యువత పోరు ఆందోళనకు భారీ ర్యాలీగా తరలిన వైసిపిశ్రేణులు





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ భేషరతుగా కూటమి ప్రభుత్వం అమలు చేయాలని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్ డిమాండ్ చేసారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు యువత పోరు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం స్థానిక మార్గాని ఎస్టేట్ లోని వైసిపి కార్యాలయం నుంచి భరత్ రామ్ ఆధ్వర్యంలో కార్లు, బైక్ లతో భారీ ర్యాలీగా బొమ్మూరులోని కలక్టరేట్ కి చేరారు. కలెక్టర్ కి వినపత్రం అందజేసిన అనంతరం భరత్ మాట్లాడుతూ ఫీజు రీ ఇంబర్స్ మెంట్ బిల్లులు విడుదల చేయకపోవడం దారుణ మన్నారు. అమ్మవడి పథకాన్ని తల్లికి వందనంగా మార్చేశారని, ఎంతమంది పిల్లలున్నా రూ 15వేలు చొప్పున ఇస్తామని ఎన్నికల ముందు నమ్మబలికారని భరత్ పేర్కొన్నారు. తల్లికి వందనం ఇంతవరకు అమలు చేయలేదు సరికదా చాలామందిని ఈ పథకం నుంచి తొలగించే ప్రయత్నం కూడా చేస్తున్నట్లు తెలుస్తోందని భరత్ ఆరోపించారు. బడ్జెట్ లో సూపర్ సిక్స్ కి సంబంధించి ఏ ఏ పథకానికి ఎన్ని నిధులు కేటాయించారని ఆయన నిలదీశారు. మెగా డీఎస్సీ అన్నారని, తొలిసంతకం కూడా చేసారని, తీరా చూస్తే 16వేల పోస్టులు ఏ రకంగా తీస్తారో అర్థం కావడం లేదని అన్నారు. అలాంటప్పుడు సంతకానికి ఇక విలువ ఏముందని భరత్ ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా వైస్సార్ సిపి శ్రేణులు కదం తొక్కి పెద్దఎత్తున యువత పోరు కార్యక్రమంలో పాల్గొన్నారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం బుద్ధి తెచ్చుకుని ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేసారు.

## మాజీ ఎంపీ భరత్ రామ్ మంజూరు చేసిన నిధులతో షాదీ ఖానా పనులు వెంటనే మొదలుపెట్టాలి

**- జిల్లా మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ నిజాం**



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: రాజమండ్రి మాజీ పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన నిధులతో షాదీ ఖానా పనులు వెంటనే మొదలుపెట్టాలి అని జిల్లా మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ నిజాం ఒక ప్రకటనలో తెలిపారు. నిజాం మాట్లాడుతూ సుమారు 80 సెంట్లు ఆవరోడ్డులో షాదీ ఖానాకు కోట్ల విలువ గల స్థలం కేటాయించి,ఎంపీ నిధుల నుండి సుమారు 30 లక్షలు ముస్లిం మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్,షాదీఖానా కు ఆవరోడ్డులో శంకుస్థాపన చేసారని ఆ నిధులు మున్సిపల్ కార్పొరేషన్ వారి ఖాతాలో జమ అవ్వడం జరిగిందని కూటమి శాసనసభ్యులు వెంటనే ముస్లిం లకు ఆవ రోడ్డులో శంకుస్థాపన జరిగిన ప్రదేశంలో పనులు మొదలుపెట్టి ముస్లిం లకు న్యాయం చేయాలనీ వారు కోరారు.

## సోము వీర్రాజుకి రెండవ సారి ఎమ్మెల్సి పట్ల బిజేపి నాయకులు వీరా వీరాంజనేయులు హర్షం



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ్యుల కోట లో జరిగే ఎమ్మెల్సి ఎన్నికలకు ఎన్డీఏ కూటమి నుండి బిజెపి రాష్ట్ర పూర్వ అధ్యక్షులు జాతీయ కార్యవర్గ సభ్యులు శ్రీ సోము వీర్రాజుకి రెండవ సారి ఎంపిక చేసినందుకు హర్షం వ్యక్తం చేసారు.

ఈ సందర్భంగా బీజేపీ వీరా వీరాంజనేయులు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారికీ బిజెపి లో మాత్రమే గుర్తింపు వస్తుందని దానికి ఇదే నిదర్శనమని అన్నారు. ఆరోజు వాజ్పేయి చెప్పినట్టు సిద్ధాంతం కోసం పనిచేసే వారిని గుర్తిం చండి అవకాశవాదులు కాదు అన్నమాట ఈ రోజు అధిష్టానం గుర్తించి ఆనాడు మహానుభావుడు వాజ్పేయి చెప్పిన మాటలు నిజజీవితంలో మా కళ్ళ ముందు కార్యరూపం దాల్చాయని అన్నారు. పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా అంకితభావంతో పని చేస్తున్న సోముకు మరువసారి ఎమ్మెల్సి పదవి రావడంతో పార్టీ శ్రేణులు ఎంతో సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు.



### కాంగ్రెస్ ను ప్రజల్లోకి తీసుకెళ్లి పనిలో

# కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

**- డాక్టర్ టి కె విశ్వేశ్వర్ రెడ్డి**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

బుధవారం ఉదయం రాజమండ్రి స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టీ.కే. విశ్వేశ్వర రెడ్డి అధ్యక్షతన అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సత్తి కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ సమీక్ష సమావేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో జరిగింది. టికె విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ను ప్రజల్లోకి తీసుకెళ్లి పనిలో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి,ఈ సమీక్ష సమావేశంలో పార్టీని వివిధ స్థాయిలలో ఏవిధంగా బలపరిచి గ్రామ గ్రామానికి గడపగడపకి కాంగ్రెస్ పార్టీని చేరువ ఏ విధంగా చేయాలి ప్రజల్లోకి కాంగ్రెస్ పార్టీని ఏ విధంగా ప్రజల్లోకి తీసుకుని వెయ్యాలి 2029లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు బలపరిచేటట్టు ప్రజల సహకారంతో అధికారం లోకి కాంగ్రెస్ పార్టీని ఏ విధంగా అధికారంలోకి తీసుకురావాలి అనే అంశాలపై చర్చించి అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో వివిధ కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి అన్నారు. అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం లో వివిధ విభాగాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులకు పదవి నియామకాలు ప్రకటించి వాటిని అభినందించడం



జరిగింది. బిక్కవోలు, రంగంపేట బ్లాక్ 1 ప్రెసిడెంట్ గా కరి రామకృష్ణారెడ్డి, అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ చైర్మన్ గా కె.వి.రెడ్డి ,వైస్ చైర్మన్ గా కోణాల రాజారెడ్డి, అనపర్తి మండల క్రిస్టియన్ సెల్ ప్రెసిడెంట్ గా పి. జాన్, కాంగ్రెస్ పార్టీ స్టేట్ క్రిస్టియన్ జనరల్ సెక్రటరీగా కె. వేగానందం, జిల్లా క్రిస్టియన్ సెల్ చైర్మన్ గా వి. నతానియల్,అనపర్తి నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ చైర్మన్ గా గుండపు ఏసు, బిక్కవోలు మండల క్రిస్టియన్ సెల్ చైర్మన్ గా జి. చెన్నయ్య లను ఎన్నుకోవడం జరిగింది అని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టికే విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సత్తి కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దానిలో భాగంగా అనేక మందిని పెద్దవారిని మరి మరియు యూత్ ని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి కాంగ్రెస్ కండువా కప్పడం జరిగిందని రాబోయే రోజుల్లో అనపర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీని ఇంకా బలోపేతం చేసే దిశగా ఇప్పుడు ఎన్నుకోబడ్డ కమిటీలన్నీ ఇష్టపడి కష్టపడి పనిచేసి 2029 కి కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో మరియు దేశంలో అధికారంలోకి తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని అనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు పిలుపునిచ్చారు. బిక్కవోలు మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ కర్రీ వెంకట సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ టీ.కే. విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ సత్తి కృష్ణ చైతన్య రెడ్డి నేతృత్వంలో కమిటీల్లో ఎన్నుకోబడ్డ ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు కార్యకర్త విశేషంగా కృషిచేసి కాంగ్రెస్ పార్టీది బలోపేతం చేయాలని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో బిక్కవోలు మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ కర్రీ వెంకట సత్యనారాయణ రెడ్డి, తేతల స్వరూప్ రెడ్డి, పడాల సాయి రెడ్డి, విజయరత్నం, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బిల్డర్ బాబి, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాక పుల్లారావు, కొవ్వూరు టౌన్ ప్రెసిడెంట్ బచ్చు బుజ్జిబాబు, యాళ్ల అనిల్ కుమార్, కొండ కుమార్, తానంకి దొరబాబు, నందికోవల బుజ్జి, కె శార గ్రేస్, దంగేటి రాజేశ్వరి, కే వీరభద్ర రావు, రాయుడు హెప్సిబా, టేకి మోడీ ఎబిలైజర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు .

## గత ప్రభుత్వంలో ఐదేళ్లు డంపింగ్ యార్డ్ అస్తవ్యస్తం చేసిన వైసీపీ ప్రభుత్వం



**నరసరావుపేట, విశ్వం వాయిస్ న్యూస్:**

కలుషితమైన వ్యర్థాలతో కుప్పల కుప్పలుగా పడి ఉన్న డంపింగ్ యార్డ్. అటు నుండి వెళ్తున్న వాహనదారులు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారు. ఇక్కడ నివసిస్తున్న ప్రజలకి అనారోగ్య సమస్యలతో ఎన్నో బాధలు పడ్డారు విపరీతమైన పొగతో నగరాన్ని కొమ్ముకొని ప్రజల్ని ఇబ్బందులకు గురి చేసిన గత ప్రభుత్వం. చదలవాడ అరవింద బాబు మార్క్ ఉమ్మడి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు నరసరావుపేట శాసనసభ్యులు వచ్చిన 8 నెలలకే డంపింగ్ యార్డ్ రూపు రేఖలు మార్చినారు ప్రత్యేకమైన దృష్టితో ప్రతిరోజు మానిటరింగ్ చేస్తూ డంపింగ్ యార్డ్ రూపురేఖలు మార్చిన ఎమ్మెల్యే గారుకి నర్సరావుపేట ప్రజానీకం అందరూ అభినందనలు తెలిపారు. తడి చెత్త పొడి చెత్త వేరు చేస్తూ వేస్ట్ మెటీరియల్ నుండి స్వచ్ఛమైన మట్టిని తయారు చేస్తున్నారు రానున్న రోజు లో డంపింగ్ యార్డ్ ని మరింత అభివృద్ధి చేసి డంపింగ్ యార్డ్ చుట్టూ ఉన్నటువంటి ప్రజానీకం ఇటువంటి ఇబ్బందులకు గురికాకుండా చర్యలు తీసుకుంటానని తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ లోనే మున్సిపాలిటీలా నెల్లూరు. గుంటూరు ప్రకాశం.కృష్ణ అధికారులు వచ్చి మన డంపింగ్ యార్డ్ ని చూసి అని ప్రాంతాల్లో ఇలా ఇంప్లిమెంట్ చేయాలని వెళ్తున్నారు

శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా నరసరావుపేట మున్సిపాలిటీ ని స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిద్దాలని ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ ని నిషేధించాలని బహిరంగ ప్రదేశాల్లో మూత్ర విసర్జన చేయవద్దని మనకోసం నిత్యం పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లను గౌరవించుకోవాలని. నర్సారావు పేట మున్సిపాలిటీ అధికారులకు అందరూ సహకరించాలని నరస రావుపేట అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అవ్వాలని తెలియజేశారు.

# విద్యార్థులకు చెల్లించవలసిన బకాయిలు వెంటనే చెల్లించాలి

- రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం..ఉన్న ఉద్యోగాలు గల్లంతు...
- హామీలను తుంగలో తొక్కిన కూటమి ప్రభుత్వం
- జగన్ హయాంలో వచ్చిన కంపెనీలు వెనక్కి పోతున్నాయి...
- అణగదొక్కే చర్యలు తిరిగి కూటమి నేతలకే చుట్టుకుంటాయి...
- హామీలు ఇచ్చేటప్పుడు తెలియదా 40 ఇయర్స్ ఇండస్ట్రీ బాబు
- మొదటి సంతకం చేస్తానన్న డీఎస్సీ నోటిఫికేషన్ ఎప్పుడో చెప్పాలి
- జక్కంపూడి గణేష్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ..
- వేలాదిగా తరలివచ్చిన యువత
- కూటమి ప్రభుత్వ బెదిరింపులకు వైసిపి కార్యకర్తలెవరూ భయపడే పరిస్థితి లేదు
- పార్టీ ఆవిర్భావ దినోత్సవం మరియు ఫీజు పోరు
- కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

ప్రతిపక్షం విద్యార్థులు తల్లిదండ్రుల తరఫున చేపట్టిన ఫీజు పోరు కార్యక్రమానికి విశేష స్పందనకు కారణం ప్రజా మద్దతేనని,అధికార పక్షంపై ప్రతిపక్షం చేపట్టిన పోరుకు ప్రజల సంపూర్ణ మద్దతు లభించిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం బొమ్మూరులోని జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,మాజీ మంత్రి చెల్లు బోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అధ్యక్షతన ఘనంగా జరిగింది. జగనన్న ఇచ్చిన పిలుపు మేరకు యువ నాయకులు జక్కంపూడి రాజా,జక్కంపూడి గణేష్ ఆధ్వర్యంలో ఫీజు పోరు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన బైక్ ర్యాలీ కార్యక్రమం పార్టీ శ్రేణులతో దద్దరిల్లింది వేలాదిగా యువత తరలి విచ్చేసారు. కార్యక్రమం రాజమహేంద్రవరం ప్రకాష్ నగర్ మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా స్వగృహం నుండి బయలుదేరి నందం గనిరాజు జంక్షన్ బైపాస్ రోడ్డు తాడితోట స్టేడియం రోడ్ శ్యామల టాకీస్ జంక్షన్ కోటిపల్లి బస్టాండ్ ఐదు బల్ల మార్కెట్ మీదుగా రాజమహేంద్రవరం రూరల్ పార్టీ కార్యాలయా నికి చేరుకుంది. అక్కడ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్ లో విద్యార్థి సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా మాజీ హోంమంత్రి, గోపాలపురం నియోజకవర్గం ఇన్చార్జి తానేటి వనిత, మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్ జక్కంపూడి రాజా, రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, కొవ్వూరు నియోజకవర్గ ఇన్చార్జ మాజీ శాసనసభ్యులు తలారి వెంకట్రావు,అనపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు సత్తి సూర్యనారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు, పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జక్కంపూడి విజయలక్ష్మి, యువజన విభాగం రీజినల్ కోఆర్డినేటర్ జక్కంపూడి గణేష్, హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడపాటి షర్మిల రెడ్డి, ఏపీ ఎన్విరాన్మెంట్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ చందన నాగేశ్వర్,రాష్ట్ర కార్యదర్శి గిరిజాల బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా మాజీ మంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాల కృష్ణ మాట్లాడుతూ ప్రతిపక్షం విద్యార్థులు తల్లిదండ్రుల తరఫున చేపట్టిన ఫీజు పోరు కార్యక్రమానికి విశేష స్పందనకు కారణం ప్రజా మద్దతేనని, అధికార పక్షంపై ప్రతిపక్షం చేపట్టిన ప్రజల సంపూర్ణ మద్దతు లభించిందన్నారు. ఫీజు పోరు



ఆందోళనలో భాగంగా విద్యార్థులు తల్లిదండ్రులతో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి తూర్పుగోదావరి జిల్లా కలెక్టరేట్లో విద్యార్థి సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. టిడిపి అబద్దాల పుట్టని ప్రజలు గుర్తించారన్నారు. చంద్రబాబు నాయుడు చెప్పినవన్నీ అబద్ధాలని ప్రజలు గుర్తించా రన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీక రించాలని నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి విడుదల చేయాలని, తక్షణం బకాయిలని విడుదల చేయాలని వైఎస్ఆర్సిపి డిమాండ్ చేస్తుందన్నారు.ప్రజా పక్షాన వైఎస్ఆర్సిపి పోరు విజయవంతమైందన్నారు. అబద్ధాలతో ఆకలికడుపులు నింపలేరని ప్రజలే గుర్తించారన్నారు. కూటమి నాయకులు జగన్ పై లేనిపోని అబద్ధాలన్నీ చెప్పారని ప్రజలు గుర్తించారు అన్నారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ అధికారం ఉన్నా లేకున్నా సరే,డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను నిలబెట్టాలనే ఒక బలమైన సంకల్పంతో ప్రజాసమస్యలపై పనిచేసేందుకు పుట్టిన పార్టీ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఆవిర్భావ వేడుక అంటే, ఎదో జెండా ఎగరేయడం, కేకులు కట్ చేయడం, ర్యాలీలు చేయడంతో సరిపెట్టడం కాకుండా బాధిత వర్గాల సమస్యలపై పోరాటం చేస్తున్నామన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై గొంతెత్తుతూ యువతపోరు పేరిట ఆందోళన చేపట్టినట్లు జక్కంపూడి రాజా చెప్పారు. ఎన్నో హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన కూటమి హామీలను నెరవేర్చడంలో తాత్సారం చేస్తోందని రాజా విమర్శించారు.ముఖ్యంగా విద్యార్థులకు క్రమం తప్పకుండా ఫీజు రీ



ఇంబర్స్ మెంట్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి, ఐదు క్వార్టర్స్ కి సంబంధించిన బిల్లులు పెండింగ్ లో పెట్టడం దారుణమన్నారు.తక్షణం బిల్లులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేసారు. కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగం కారణంగా ఉన్న కొత్తగా ఉద్యోగాలు మాట దేవుడెరుగు ఉన్న ఉద్యోగాలు పోతున్నా యని ఆయన ఎద్దేవా చేసారు.జగన్మోహన్ రెడ్డి హయాంలో వచ్చిన కంపెనీలు,పారిశ్రామిక సంస్థలు ఇక్కడ ఉన్న శాంతిభద్రతల సమస్యకు భయపడి వెనక్కి పోతున్నాయని ఆయన ఆరోపించారు. ఫలితంగా కొత్తగా ఒక్క ఉద్యోగం కూడా ఇచ్చే పారిస్తాయి కొరవడిందని అన్నారు. సూపర్ సిక్స్ లో చెప్పినట్టు ప్రతినెలా 3 వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వకపోవడం శోచనీయమని రాజా విమర్శించారు. గడిచిన ఏడాది నుంచి ప్రతి నిరుద్యోగికి భృతి చెల్లించాలని ఆయన డిమాండ్ చేసారు.వైసిపి ప్రభుత్వ హయాంలో కొత్తగా 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు తీసుకొచ్చి,భూ కేటాయింపు లు చేసి,నిర్మాణాలు కూడా ప్రారంభించిందని, అన్ని అనుమతులు వచ్చాయని అయితే వాటిని పూర్తిగాఆపేయడం దారుణమని ఆయన విమర్శించారు. జగన్ కి పేరు వస్తుందన్న ఉద్దేశ్యంతో ఆపేసి, ప్రయివేటు పరం చేయాలని కూడా చూస్తున్నారని ఆయన విమర్శించారు. మాట్లాడినవాళ్లను, ప్రశ్నించి నవాళ్లను అణగదొక్కే చర్యలు చేపడుతున్నారో ఆ చర్యలు రేపొద్దున మీరే ఇబ్బంది పడే పరిస్థితి వస్తుందని జక్కంపూడి రాజా వ్యాఖ్యానించారు. సూపర్ సిక్స్ అని ఎన్నికల ముందు ప్రకటించిన ఏ ఒక్క హామీని నేటికి అమలుపరచలేదని ఇప్పటికప్పుడు వాయిదాలు వేసుకుంటూ పబ్బం





గడుపుకుంటున్నారన్నారు.. డీఎస్సీ మీద తొలి సంతకం పడతానన్న చంద్రబాబు నాయుడు నేటికి కూడా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయలేదన్నారు. మాటలు చూస్తే కోటలు దాటుతున్నాయని చేతలు చూస్తే ఎక్కడ ఎక్కడ ఉన్నాయన్నారు జగనన్న ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో నడిచాయని కూటమి ప్రభుత్వం చేసిందంతా శూన్యమే అన్నారు.. కూటమి ప్రభుత్వంలో ఏ ఒక రంగాన్ని కూడా అభివృద్ధి పరచలేదని మెడికల్ కాలేజీ విషయంలో విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటు న్నారని ప్రైవేటీకరణ చేస్తాన నడం సమంజసం కాదన్నారు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు.. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఆమె డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, పథకాలు ఇవ్వకుండా దగా చేసిందని ఆరోపించారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కడం, ప్రజలను పక్కదారి పట్టించడం కూటమి ప్రభుత్వం నైజం అన్నారు. అన్ని రంగాలలో మోసం.. దగా.. వంచనకు గురి చేశారని ఆరోపించారు. సామాజిక అభివృద్ధి చదువుతూనే సాధ్యమని నమ్మిన జగన్ పేద పిల్లలకు ఉన్నత చదువు కల్పించాలని తపిస్తే.. కూటమి ప్రభుత్వం వారి భవిష్యత్తును నిర్వీర్యం చేస్తోందన్నారు.విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాట మాడుతోందని,జగన్ ప్రభుత్వ హయాంలో గత డిసెంబర్ త్రైమాసికంలో 12609 కోట్లు విడుదల చేయడం జరిగిందని, విద్యా దేవన వసతి దీవెన పథకాలకే 18 వేల కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జక్కంపూడి గణేష్ మాట్లాడుతూ 40 సంవత్సరాల రాజకీయ చరిత్రలో చంద్రబాబు నాయుడు చెప్పింది ఏనాడు చేయలేదని అబద్ధాపు హామీలతో ప్రజలు మోసం చేస్తూ పబ్బం గడుపుకోవడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు.. విద్యార్థులతో ఆడుకుంటున్న ఈ కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

## మైనింగ్ అనుమతుల కోసం ప్రజాప్రాయ సేకరణ

**బెల్లంకొండ, విశ్వం వాయిస్ న్యూస్:**

రాధాకృష్ణ మినరల్ లైమ్ స్టోన్ కంపెనీవారి పర్యావరణ అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవడంతోప్రజాభిప్రాయ సేకరణ చేపట్టినట్లు డిఆర్డీ మురళి తెలిపారు. బెల్లంకొండ మండలంలోనిపాపాయపాలెం గ్రామంలో పొల్యూషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నజీనా బేగం, డిఆర్డీ మురళి, ఆర్డిఓ రమాకాంత్ రెడ్డి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఇరువురు రైతులు మా భూములు ఉన్నాయని అభ్యంతరం వ్యక్తం చేశారు మాకు డికె పట్టాలు ఉన్నాయి అని తెలియజేశారు.అదేవిధంగా పిడుగురాళ్ల పట్టణానికి చెందిన కొత్త హనుమంతరావు కూడా అభ్యంతరం వ్యక్తం చేసి తన వద్ద ఉన్న సమాచారాన్ని అర్జీ రూపంలో అందజేశారు.ఈ కార్యక్రమానికి ఏఎస్ఐ బెనహర్ సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రజాభిప్రాయ సేకరణకు పర్యావరణవేత్తలు ఎన్జీవోల నాయకులు గ్రామ ప్రజలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. మైనింగ్ కంపెనీ పరిసర గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేపటాలని గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కంపెనీలో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని పరిసర గ్రామాల్లో భారీ ఎత్తున మొక్కల పెంచి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. వీఆర్వో మురళి మాట్లాడుతూ ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అష్రపున్నీషా బేగం, ఆర్ఎస్ఐ శ్రీనివాసరావు మరియు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



సినీ వాయిస్ CINEMA



## బోల్డ్ అవతారంతో
# రియాలిటీ బ్యూటీ

రియాలిటీ షోలతో మంచి పేరు తెచ్చుకుంది షామా శికందర్. యే మేరీ లైఫ్ హై ఈ బ్యూటీకి మంచి పేరు తెచ్చిన సంగతి తెలిసిందే. బుల్లితెర, వెండితెర రంగంలో కెరీర్ సాగిస్తున్న ఈ బ్యూటీ విదేశీ ప్రియుడు జేమ్స్ మిల్లిరోన్ తో రొమాంటిక్ డేట్ లో ఉన్న సంగతి తెలిసిందే. షామా నిరంతర ఫోటోషూట్లు, వీడియో షూట్లతో సోషల్ మీడియాల్లో భారీ ఫాలోయింగ్ పెంచుకుంది. ముఖ్యంగా ఈ బ్యూటీ బోల్డ్ ఫోటోషూట్లకు విపరీతమైన స్పందన వస్తోంది. ఇటీవల వరస ఫోటోషూట్‌లతో అగ్గి రాజేస్తున్న ఈ బ్యూటీ తాజాగా మరో బోల్డ్ ఫోటోషూట్ ని షేర్ చేయగా అది ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. భర్త మిల్లిరాన్ తో కలిసి ఓ ఫ్యాషన్ ఈవెంట్ కి అటెండయిన షామా ఈ స్పెషల్ యూనిక్ ఫోటోషూట్ తో రెచ్చిపోయింది. గుర్తుంచుకోవాల్సిన సాయంత్రం! అంటూ షామా ఈ ఫోటోషూట్ ని ఇన్ స్టాలో షేర్ చేసింది. ఇందులో షామా డస్కీ అవతార్, రివీలింగ్ ఔట్ ఫిట్స్ తో మరోసారి మతులు చెడగొట్టింది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ ని యువతరం వైరల్ గా షేర్ చేస్తున్నారు. షామా ఈ కొత్త లుక్ లో ఎంతో గ్లామరస్ గా ఉందంటూ అభిమానులు ప్రశంసిస్తున్నారు. ఫోటోషూట్ లో తన భర్తతో కలిసి ఉన్న ఫోటోలను నెటిజనులు షేర్ చేస్తున్నారు. రియాలిటీ క్వీన్ షామా జేమ్స్ మిల్లిరాన్ కి సరిజోడు అని కూడా కాంప్లిమెంట్లు ఇస్తున్నారు. విదేశీతో షామా రొమాన్స్ అద్భుతంగా కుదిరిందన్న ప్రశంసలు కురుస్తున్నాయి.



## రామ్ చరణ్‌కు బాలీవుడ్ ఆఫర్?

తమిళ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రామ్ చరణ్ చేసిన గేమ్ ఛేంజర్ ఎన్నో అంచనాలతో వచ్చి డిజాస్టర్ అయింది. మెగా ఫ్యాన్స్ ఆశలన్నింటి పైనా గేమ్ ఛేంజర్ నీళ్లు చల్లింది. రామ్ చరణ్ మాత్రం గేమ్ ఛేంజర్ రిజల్ట్ ను పక్కన పెట్టేసి తన తర్వాతి సినిమా కోసం రెడీ అయిపోయి, ఆల్రెడీ దానికి సంబంధించిన షూటింగ్ ను కూడా మొదలుపెట్టాడు. చరణ్ తన తర్వాతి సినిమాను ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సాన దర్శకత్వంలో చేయనున్న విషయం తెలిసిందే. చరణ్ కెరీర్ లో 16వ సినిమాగా తెరకెక్కుతున్న ఈ మూవీలో జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా షూటింగ్ ను ఈ ఏడాది చివరకు పూర్తి చేయాలని బుచ్చిబాబు ప్లాన్ చేసుకున్నాడు. బుచ్చిబాబు సినిమా తర్వాత రామ్ చరణ్, సుకుమార్ దర్శకత్వంలో ఓ సినిమాకు ఆల్రెడీ కమిటయ్యాడు. కానీ సుకుమార్ చరణ్ తో సినిమాను మొదలుపెట్టడానికి చాలా టైమ్ పట్టేట్టుంది. సినిమా స్క్రిప్ట్ కోసమే సుకుమార్ దాదాపు ఏడాది సమయం తీసుకోవాలనుకుంటున్నాడు. దాంతో పాటూ సుకుమార్ సొంత బ్యానర్ సుకుమార్ రైటింగ్స్ లో కూడా తనకు కొన్ని కమిట్‌మెంట్స్ ఉన్నాయి. అంటే బుచ్చిబాబు సినిమా పూర్తయ్యాక సుకుమార్ మూవీ మొదలు పెట్టేలోపు చరణ్ కొంత కాలంపాటూ ఫ్రీ గా ఉండనున్నాడు. ఈ గ్యాప్ లో ఖాళీగా ఉండకుండా ఓ సినిమా చేయాలని చూస్తున్నాడట చరణ్. అందులో భాగంగానే చరణ్ కొంతమందితో చర్చలు జరుపుతున్నాడని సమాచారం.



## అనన్య చిల్ మూమెంట్

'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2' సినిమాతో బాలీవుడ్‌లో పరిచయం అయిన ముద్దుగుమ్మ అనన్య పాండే. బాలీవుడ్ నటుడు చుంకీ పాండే వారసురాలిగా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన అనన్య పాండే తనకంటూ ప్రత్యేక గుర్తింపు కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తుంది. మొదటి సినిమాతోనే నటిగా మంచి పేరు సొంతం చేసుకున్న అనన్య పాండే ఆ తర్వాత వరుసగా సినిమాలు చేస్తూ వస్తోంది. 2022లో విజయ్ దేవరకొండకు జోడీగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో 'లైగర్' సినిమాలో నటించిన విషయం తెల్సిందే. ఆ సినిమా డిజాస్టర్‌గా నిలిచింది. తనకు ఇష్టం లేకుండానే ఆ సినిమాలో నటించాను అంటూ ఇటీవల ఒక ఇంటర్వ్యూల అనన్య పాండే చెప్పి అందరిని సర్‌ప్రైజ్ చేసింది. లైగర్ ఫ్లాప్ కావడంతో సౌత్ సినిమాలపై అనన్య ఆసక్తి చూపించడం లేదు. తండ్రి కారణంగా ఇండస్ట్రీలో ఈజీగానే ఎంట్రీ దక్కించుకున్న అనన్య పాండే సక్సెస్ కోసం ఎక్కువగానే కష్టపడుతుందని ఆమె సన్నిహితులు అంటున్నారు. లైగర్ సినిమా తర్వాత కథల ఎంపిక విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు అనన్య ఇటీవల ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. ఏడాదికి మూడు నాలుగు సినిమాల చొప్పున చేస్తూ వస్తున్న అనన్య పాండేకు బాలీవుడ్‌లో స్టార్ హీరోలకు జోడీగా నటించేందుకు ఆఫర్లు దక్కాల్సి ఉంది. స్టార్ హీరోల సినిమాల్లో నటించినప్పుడే స్టార్ హీరోయిన్స్ సరసన నిలిచే అవకాశం ఉంటుంది. హీరోయిన్‌గా ఎంత బిజీగా ఉన్న అనన్య సోషల్ మీడియా ద్వారా అందమైన ఫోటోలను షేర్ చేయడం మాత్రం మానదు. దాదాపుగా 26 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న అనన్య పాండే రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూనే ఉంటుంది. తాజాగా మరోసారి అనన్య పాండే తన ట్రిప్‌కు సంబంధించిన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వైరల్ అయింది. స్వర్గంలో చివరి రోజు అంటూ క్యాప్షన్ ఇచ్చి తన అందమైన పిక్చర్స్‌ను అక్కడి లొకేషన్స్, ఫుడ్, జంతువులు, ప్రకృతిని చూపించింది. అన్ని ఫోటోలు చూపరులను తెగ ఆకట్టుకుంటున్నాయి.

## విడాకుల బాటలో
# మరో టీమిండియా క్రికెటర్




ఇటీవల కాలంలో విడాకులు తీసుకునే వారి సంఖ్య అధిక మవుతోంది. ముఖ్యంగా సినీ సెలబ్రిటీలు విడాకులు తీసుకుం టున్నారు. ఈ రోజున ఏ సెలబ్రిటీ విడాకులు ప్రకటిస్తారో అన్నట్టుగా పరిస్థితి మారిపోయిం ది.తాజాగా సినిమా వారికి ఏమాత్రం తీసిపోని విధంగా టీమిండియా క్రికెటర్లు సైతం విడాకులు తీసుకుం టున్నారు. ఇప్పటికే చాలామంది టీమిండియా క్రికెటర్లు , తమ భార్యలకు విడాకులు ఇచ్చారు. కొంతమంది క్రికెటర్లు ఇదే బాటలో పయనిస్తున్నారు.టీమిండియా క్రికెటర్లు విడాకులు తీసుకుంటున్నారనే వార్త ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. టీమిండియా స్టార్ బౌలర్ యుజ్వేంద్ర చాహల్ వైవాహిక జీవితం గురించి గత కొద్ది రోజులుగా అనేక వార్తలు వైరల్ అవుతూనే ఉన్నాయి.చాహల్ అతని భార్య ధనశ్రీ వర్మ ఇటీవలే విడాకులు తీసుకున్నారు.తమ విడాకుల గురించి ఈ జంట అధికారికంగా ప్రకటించారు. మరో టీమిండియా మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ కూడా తన వైవాహిక జీవితానికి గుడ్ బై చెప్పబోతున్నారంటూ ప్రచారం జరుగుతోంది. కొంతకాలం నుంచి వీరిద్దరి మధ్య అభిప్రాయభేదాలు తలెత్తినట్టు తెలుస్తోంది. దీని కారణంగానే ఏడాది నుంచి వీరు విడివిడిగా తమ జీవితాన్ని కొనసాగిస్తున్నారు. వీరిద్దరు సోషల్ మీడియాలో ఒకరినొకరు అన్ ఫాలో చేసుకోవడంతో విడాకుల వార్తలకు మరింత బలం చేకూరినట్టయింది. సెహ్వాగ్ దాదాపు విడాకులు తీసుకున్నట్టే అని తెలుస్తోంది.తాజాగా మరో టీమిండియా క్రికెటర్ తన భార్యకు విడాకులు ఇవ్వడానికి రెడీ అవుతున్నారనే ప్రచారం జరుగుతోంది.మనిష్ పాండే విడాకుల బాట పట్టనున్నారనే ప్రచారం జరుగుతోంది.మనిష్ పాండే కన్నడలో నటిగా ఎంతో గుర్తింపు తెచ్చుకున్న ఆశ్రిత శెట్టిని ప్రేమించి 2019లో వివాహం చేసుకున్నాడు. అయితే ఆశ్రితా శెట్టి, మనీష్ పాండేకి మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తాయని, త్వరలోనే ఈ జంట విడాకులు తీసుకోబోతుందంటూ ప్రచారం జరుగుతుంది.ఇందుకు కారణం కూడా వీరిద్దరూ సోషల్ మీడియాలో తమ పెళ్ళి ఫోటోలను తొలగించడమే. ప్రస్తుతం వీరిద్దరు విడివిడిగా ఉంటున్నారని తెలుస్తోంది. విడాకులకు సంబంధించి కోర్టులో విచారణ సాగుతుందని, తుది తీర్పు వెలువడగానే తమ విడాకుల గురించి కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

# ఒకప్పుడు స్టార్ ఆల్ రౌండర్.. కట్ చేస్తే డ్రగ్స్ స్మగ్లింగ్




ఓడలు బండ్లు అవుతాయి, బండ్లు ఓడలు అవుతాయి అంటే ఇదేనేమో. ఒకప్పుడు క్రికెట్‌లో స్టార్ ఆల్‌రౌండర్‌గా ఓ వెలుగు వెలిగిన క్రికెటర్ , ఇప్పుడు స్మగ్లర్‌గా మారి పోలీసుల చేతికి చిక్కి అరెస్ట్ అయ్యాడు. ఆ క్రికెటర్ మరెవరో కాదు క్రిస్ లూయిస్.ఇంగ్లాండ్ క్రికెట్‌లో క్రిస్ లూయిస్ ఆల్ రౌండర్‌గా ఓ వెలుగు వెలిగాడు.అతను 1968 ఫిబ్రవరి 14న గయానాలోని జార్జ్‌టౌన్‌లో జన్మించాడు. క్రిస్ లూయిస్ 1990 నుండి 1998 వరకు ఇంగ్లాండ్ తరపున 32 టెస్టులు, 53 వన్డేలు ఆడాడు. అతను కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్, కుడిచేతి ఫాస్ట్-మీడియం బౌలర్.విచిత్రం ఏమిటంటే క్రిస్ లూయిస్ తన తొలి సెంచరీ ఇండియాపైనే సాధించాడు.1993లో భారతదేశ పర్యటనలో చెన్నై టెస్టులో ఇంగ్లాండ్ తరపున అతను తన తొలి సెంచరీ సాధించాడు. అయితే ఆ మ్యాచ్‌లో టీమిండియానే విజయం సాధించింది. కానీ లూయిస్ చేసిన సెంచరీ గురించే ఎక్కువ చర్చ జరిగింది. అంతలా అతను బ్యాటింగ్‌తో అభిమానులను ఆకట్టుకున్నాడు.అతను తన కెరీర్‌లో అనేక విజయాలు సాధించాడు. ముఖ్యంగా 1990ల్లో స్టార్ ఆల్ రౌండర్‌గా క్రిస్ లూయిస్ మంచి గుర్తింపు దక్కించుకున్నాడు. అయితే క్రమశిక్షణా రాహిత్యం కారణంగా అతని కెరీర్ ముగిసింది. సహచరులతో దురుసుగా ప్రవర్తించడం, ప్రాక్టీస్ సెషన్లకు ఆలస్యంగా రావడం, నియమాలు పాటించకపోవడం వంటి కార్యక్రమాలతో జట్టుకు తలనొప్పిగా మారాడు.దీంతో క్రమశిక్షణ చర్యల్లో భాగంగా అతను జట్టులో స్థానం కోల్పోయాడు. క్రికెట్‌లో తన స్థానాన్ని కోల్పోయిన తర్వాత క్రిస్ లూయిస్ చేడు మార్గాలను ఎంచుకున్నాడు. డబ్బు కోసం అక్రమ మార్గాన్ని ఎంచుకున్నాడు. డ్రగ్స్ స్మగ్లింగ్‌లోకి అడుగు పెట్టాడు. 2008లో, రూ. 1.5 కోట్లు విలువైన ద్రవరూప కొకైన్‌ను అక్రమంగా తరలిస్తూ లండన్ పోలీసులకు పట్టుబడ్డాడు.దీంతో 13 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించాడు. ఒక వేళ అతడు క్రమశిక్షణగా ఉన్నట్లయితే, ఇంగ్లాండ్‌కు మరొక గొప్ప ఆల్‌రౌండర్‌గా నిలిచేవాడేమో అనిపిస్తోంది. స్ లూయిస్ జీవితం క్రికెటర్లకు మాత్రమే కాకుండా అందరికీ ఒక గుణపాఠం. అతను తన ప్రతిభను వృధా చేసుకున్నాడు.

# చాహల్‌కు మాజీ భార్య కౌంటర్.. మరో అమ్మాయితో కనిపించడంతో



టీమిండియా స్టార్ బౌలర్ యుజ్వేంద్ర చాహల్ వైవాహిక జీవితం గురించి గత కొద్దిరోజులుగా అనేక వార్తలు వైరల్ అవుతూనే ఉన్నాయి. చాహల్ అతని భార్య ధనశ్రీ వర్మ విడాకులు తీసుకుంటున్నారంటూ కొంతకాలంగా ప్రచారం జరిగింది.యుజ్వేంద్ర చాహల్ భార్య ధనశ్రీ వర్మ పాపులారిటీ గురించి కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. ఆమెకు సోషల్ మీడియాలో ఫుల్ క్రేజ్ ఉంది. ధనశ్రీ వర్మ డ్యాన్సర్‌గా, కొరియోగ్రాఫర్‌గా , సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్‌గా కూడా ఆమె ప్రత్యేక గుర్తింపు దక్కించుకున్నారు. ధనశ్రీ వర్మ తెలుగులో హీరోయిన్‌గా కూడా నటిస్తోంది. అయితే గత కొంతకాలంగా యుజ్వేంద్ర చాహల్,ధనశ్రీ వర్మల మధ్య అభిప్రాయభేదాలు రావడంతో వీరు వీడిగా ఉంటున్నారనే ప్రచారం ఊపందుకుంది.ఇదే సమయంలో చాహల్ తన భార్య ధనశ్రీతో ఉన్న ఫొటోలన్నింటినీ తొలగించాడు. ధనశ్రీ కూడా చాహల్‌ను అన్‌ఫాలో చేసింది. అంతకు ముందు ధనశ్రీ వర్మ తన ఇన్‌స్టాగ్రామ్‌లో తన పేరు నుంచి భర్త పేరుని తొలగించింది. దీంతో అప్పటి నుంచి వీరి విడాకుల గురించి పుకార్లు చేస్తున్నాయి.ఇద్దరూ ఒకరినొకరు అన్‌ఫాలో చేయడంతో నిజంగానే విడాకులు తీసుకోనున్నట్లు ప్రచారం జరిగింది. మొత్తానికి అందరూ అనుకున్నట్టుగానే చాహల్, ధనశ్రీ విడాకులు తీసుకున్నారు.తమ విడాకుల గురించి ఈ జంట అధికారికంగా ప్రకటించారు. బాంద్రా ఫ్యామిలీ కోర్టులో చాహల్,ధనశ్రీ వర్మ విడాకుల తుది విచారణ సాగుతోంది. సరిగ్గా ఇదే సమయంలో దుబాయ్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో, చాహల్ స్టాండ్స్‌లో ఒక మహిళతో కనిపించాడు.ఇదే ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. చాహల్‌తో కనిపించిన ఆ మిస్టరీ గర్ల్ ఎవరా అని నెటిజన్లు ఆరా తీయగా, ఆమె ఓ ఆర్జే మహవాష్‌గా తేలింది. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌లో వీరిద్దరూ కలిసి కనిపించారు. వీరిద్దరి మధ్య డేటింగ్ జరుగుతోందని పుకార్లు వచ్చాయి, అయితే మహవాష్ వాటిని ఖండించారు.



VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com